# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 20 జూలై 2024 | సంపుటి: 17 | సంచిక: 77 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్

ఆపరేటింగ్ సిస్టమ్ దెబ్బతినడంతో పలు కంపెనీల్లో సమస్యలు

న్యూయార్క్,జూలై19: మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్ కావటంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్ పడింది. అమెరికా, ఆస్ట్రేలియాల్లో దేశాల్లో ఎక్కడి విమానాలు అక్కడే ఆగిపోగా.. ఇండియాలో మాత్రం కొన్ని ఎయిర్ పోర్టుల్లో టికెట్ల బుకింగ్ కాకపోవటం వంటి సమస్యలు తలెత్తాయి. కంప్యూటర్లలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆపరేటింగ్ చేసే అన్ని కంపెనీల్లో ఇదే సమస్య తలెత్తింది. మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ క్రౌడ్ స్ట్రైక్ సమస్య ఏర్పడింది. దీంతో మైక్రోసాఫ్ట్ కు సంబంధించిన పలు సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా పలు సాఫ్ట్ వేర్ సంస్థలతోపాటు బ్యాంకులు, విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇండియాలో కూడా సమస్య ఏర్పడింది. ఇండియా కు చెందిన పలు ఎయిర్ లైన్స్ ఇండిగో, ఆకాశ, స్పైస్ జెట్ విమానాలు ఉదయం 10.45 గంటల నుంచి నిలిచిపోయాయి. మైక్రోసాఫ్ట్ విండోస్ ఆధారంగా పనిచేసే ల్యాప్ టాప్ లు , మైక్రోసాఫ్ట్ 360 ఆధారంగా పనిచేసే సర్వీసులపై ఎక్కువగా ప్రభావం చూపింది. అంతేకాదు ఈ సర్వీసులను పొందుతున్న బ్యాంకులు, ౹÷నాన్షియల్ కంపెనీ?ల, మీడియా సంస్థల్లో పనులు నిలిచిపోయాయి. మైక్రో సాఫ్ట్ సర్వర్లు పనిచేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తి ప్రపంచవ్యాప్తంగా విండోస్ ల్యాప్ టాప్ లు పనిచేయడం లేదని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో ఫిర్యాదు కూడా చేస్తున్నారే?. తమ ల్యాప్ టాప్ సైబర్ దాడులకు సైతం గురయ్యాయని యూజర్లు గగ్గోలు పెడుతున్నారు. క్లౌడ్-ఆధారిత సర్వీసులలోయూజర్లు సమస్యలను ఎదుర్కొంటున్నారు. అవుట్టేజ్ డిటెక్షన్ ప్లాట్ఫారమ్ డౌన్ డిటెక్టర్ కు ప్రపంచవ్యాప్తంగా ఈ సర్వీసుల అంతరాయం కలిగింది. 74 శాతం మందియూజర్లు మైక్రోసాఫ్ట్ స్టోర్లోకి లాగిన్ అవ్వడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. మిగతా 12లో..







# ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు డాక్టరేట్

మద్రాస్ ఐఐటి నుంచి పట్టా అందుకున్న శాస్త్రవేత్త

చెన్నై,జూలై19: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మద్రాస్ ఐఐటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్‌లో జరిగిన 61వ స్నాతకోత్సవంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆయన డాక్టరేట్‌ను పొందారు. 60ఏళ్ల వయసులో ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ... మద్రాస్ ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ నుంచి పీహెచ్‌డీ మిగతా 12లో..

# హైడ్రా ఛైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి

హైడ్రా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

హైడ్రా పరిధి ఖరారు

హైదరాబాద్,జూలై19: ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు,విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించ నున్నారు. సభ్యులుగా రెవెన్యూ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి ,హైదరాబాద్ మంత్రులు వీరితో పాటు సీఎస్, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీ జీహెచ్ఎంసీ మేయర్ ఉండనున్నారు. ఈ మేరకు పరభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ వరకు ఆస్తుల పరిరక్షణ, విప్తతు సంరక్షణపై పనిచేయనుంది హైడ్రా. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)ను బలమైన వ్యవస్థగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ మిగతా 12లో..

# వచ్చే మూడేళ్లలో పాఠశాలల మరింత బలోపేతం

ప్రణాళికలు సిద్ధంచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్,జూలై19: వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీ ల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.





# గ్రూప్-2 పరీక్షలు వాయిదా

ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం

హైదరాబాద్,జూలై19: గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే మిగతా 2లో..



# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,జూలై19: రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను మిగతా 2లో..

# పెద్దవాగుకు భారీ గండి

వరద ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు

- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- చర్ల వద్ద తాపేరుకు వరదఉధృతి
- అధికారులను అప్రమత్తంచేసిన ప్రభుత్వం
- అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వానలు
- విశాఖ జిల్లాను వదలని వర్షాలు

భద్రాద్రి కొత్తగూడెం,జూలై19: భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో మిగతా 2లో..



# కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్,జూలై19: కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అర్హులైన కార్మికుల పిల్లలకు 2024-25 ఏడాదికి గాను స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీడీ కార్మికులు, సినీ కార్మికులు, లైమ్‌స్టోన్, డోలోమైట్, మైకా, ఐరన్‌ఓర్, మాంగనీస్ ఓర్, క్రోమ్ ఓర్ కార్మికుల పిల్లల నుంచి దరఖాస్తులు కోరారు. 1వ తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి. అలాగే ఇంటర్ నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అక్టోబర్ 31లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోరారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను, 01206619540 హెల్ప్‌లైన్ నంబర్, ఠ।టూ।బీఅనిబూ.ఙనీల.తినికు మెయిల్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# ఆగివున్న లారీని ఢీకొన్న కారు

ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థుల దుర్మరణం

హైదరాబాద్,జూలై19: హైదరాబాద్ దుండిగల్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్ ఎగ్జిట్ 5 దగ్గర రోడ్డుపై ఆగి ఉన్న లారీని స్కోడా కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో వీఎన్ఆర్ కాలేజీకి చెందిన ముగ్గురు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కారు కుత్బుల్లాపూర్ నుంచి దుండిగల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కాసేపు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మిగతా 2లో..

# వ్యవసాయాన్ని నిర్లక్ష్యంచేసిన గత ప్రభుత్వం

- గిట్టుబాటు ధరలుకూడా కల్పించని కేసీఆర్
- రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్‌పామ్‌కు మంచి అవకాశాలు
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్ బాబు
- కాంగ్రెస్ చెప్పింది చేస్తుంది.. రుణమాఫీ చేసి చూపాం
- రుణమాఫీతో ప్రతిపక్ష నాయకుల నోళ్ళు మూత
- మంత్రి శ్రీధర్‌బాబు ఘాటు విమర్శలు



పెద్దపల్లి,జూలై19: గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా మిగతా 2లో..

# సంపాదకీయం

## వ్యవసాయానికి అండ కావాలి !

వ్యవసాయానికి అండగా నిలిచి దానిని పండగ చేస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. మనది వ్యవసాయిక దేశం. ఈ విషయాన్ని మరచి పాలకులు వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికల విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. పారిశ్రామిక రంగానికి ఇచ్చిన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. ఈ రంగానికి ప్రోత్సాహం ఇచ్చి, ఆధునీకరస్తే దేశ ఆర్థిక పరిస్థితి మారుతుంది. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్త బలపడుతుంది. బడ్జెట్ చర్చల్లో ఎక్కడా వ్యవసానికి పెద్దపీట వేసిన దాఖలాలు లేవు. దేశంలో ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్నా ఇప్పటికీ మనలను కాపాడుతున్నది వ్యవసాయమే. ఈ విషయం గుర్తించ, నిపుణలు సలహాలు తీసుకుని ముందుకు సాగాలి. ఎందుకనో పాలకులు ఎవరు వచ్చినా ఈ దిశగా కృషి చేయడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని మోడీ తన పదేళ్ల కాలంలో వ్యవసాయాభివృద్ధికి గట్టి చర్యలు తీసుకోలేదు. రైతులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోలేదు. రైతులు ఎవరికి వారు తమ స్వశక్తితో పంటలు పండిస్తూ పోతున్నారు. అప్పులపాలవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అయినా ప్రభుత్వాల్లో కదలిక రావడం లేదు. రైతులకు ఆత్మాభిమానం ఎక్కువ. చేసిన అప్పులు తీర్చలేకపోతే పొలాలు అమ్ముకుని, వ్యవసాయం మానుకోవడం లేదా ఆత్మహత్య చేసుకోవడం చూస్తున్నాం. ఈ పరిస్థితిని మార్చగలిగే పాలకులు రావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతురుణమాఫీ వల్ల తాత్కాలికంగా రైతులకు ఊరట దక్కనుంది. ఇది శాశ్వత సమస్య పరిష్కారం చూపదు. అలాగే రుణమాఫీలను ఇకముందు ప్రకటించే అవసరం రాకుండా చూసుకోవాలి. అందుకు అనుగుణంగా బలమైన వ్యయసాయ విధానం అవలంబించాలి. వ్యవసాయానికి ఏమి అవసరమో గుర్తించి ముందుకు సాగాలి. అయితే రుణమాఫీని కూడా తప్పుపట్టి పబ్బం గడుపుకోవాలని రాజకీయా పార్టీలు చూస్తున్నాయి. అలాకాకుండా రైతులు బాగు పడేందుకు తమవద్ద ఉన్న పరిష్కారాలు చెబితే బాగగుంటుంది. రుణమాఫీని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరే కించిన తీరు ఆశ్చర్యాన్ని కలిగించింది. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ చేశారని బండి విమర్శించడం దారుణం. రుణమాఫీ చేయకుంటే ఎప్పుడని అడుగుతారు. చేస్తే.. ఇలా విమర్శలకు దిగుతారు. కెటిఆర్ అయితే అధికారం తమది కాదు కనుక తామున్నదే విమర్శలు చేయడానికి అని ఫిక్స్ అయ్యారు. అందుకే ఆయన అడ్డదిడ్డంగా విమర్శలు చేస్తూనే ఉంటారు. కెటిఆర్ బాటలోనే బండి, ఇతర బిజెపి నేతలు విమర్శించడమే సహేతుకంగా లేదు. ఎందుకంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్న రాష్ట్రాలను అభినందించడం లేదు. కేవలం రాజకీయాలు చేయడమే వీరు కూడా పనిగా పెట్టుకున్నట్లుగా ఉంది. నిజానికి ప్రజా ప్రభుత్వాలు రైతాంగం పడుతున్న కష్టాలను గుర్తించి, వారి పురోగతిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ అంద జేయడం నిజంగానే అభినందించాల్సి విషయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముందుక రావడం మంచి పరిణామం. అయితే ఇది పూర్తిగా రైతుల జీవితాలను బాగుచేస్తుందని చెప్పలేం. ఇది మంచి ప్రయత్నం గానే చూడాలి. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ అనే అంశం దేశంలోనే అత్యంత సాహసోపేత నిర్ణయం. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ఊతమివ్వడం అనివార్యం కావాలి. దేశానికి వెన్నెముక రైతు అంటూ ప్రకటనలు ఇవ్వకుండా వారికి వెన్నుదన్నుగా ఉండాలన్న సంకల్పం కావాలి. సాగునీటి రంగాన్ని వృద్ధి చేసేందుకు ప్రాజెక్టులు నిర్మించి వాటిని అందుబాటులోకి తేవాలి. సాగునీరు అందుబాటులోకి వచ్చాక, విద్యుత్ కూడా అందుబాటులో ఉండేలా చేయాలి. మార్కెట్లను బలోపేతం చేసిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయగలగాలి. పంటలు ఏవి వేయాలో, ఏవి వేస్తే లాభమో కూడా రైతులను చైతన్యం చేయాలి. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి సాగునీరు. విద్యుత్ ఇస్తే రైతులు బంగారం పండిస్తారు. దేశానికి కడుపు నిండా బువ్వ పెడతారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. అందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. ఇంతకాలంగా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న పల్లెలను, కర్షకులను ప్రకృతిని నిర్లక్ష్యం చేయడంతోనే వ్యవసాయ రంగం దెబ్బతింటున్నది. అందుకే ఆహార పదార్థాలు దిగుమతి చేసుకునే దుస్థితి ఏర్పడింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పట్టించుకోకపోవడంతో పేదరికం ఇంకా విలయతాండవం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు, నేతన్నల ఆకలిచావులు ఆగడం లేదు. సాగు, తాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రుణమాఫీకి రేవంత్‌రెడ్డి రూ.31వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారు. మానవీయ కోణంలో ఆలోచిస్తే కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ కోసం ఖర్చు చేస్తున్నది. అంతేకాక రైతు భరోసా కోసం రూ.8 నుంచి రూ.10 వేల కోట్లు, పంట బీమా, రైతు బీమాకు రూ.5 నుంచి పది వేల కోట్లు ఖర్చు పెడుతున్నది. ఇవే గాక పంట రుణాలు, ఇతరత్రా రుణాల రాయితీల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. ఇవన్నీ పెట్టుబుడుగలుగానే గుర్తించాలి. రైతే దేశానికి వెన్నెముక అని ఉపన్యాసాలిచ్చి వెడుతున్నారే తప్ప, రైతుల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేవారెవ్వరూ కారనరావడం లేదు. పంటలకు బీమా అందించలేకపోయారు. కొత్త వ్యవసాయ విధానాలు అవలంబించాల్సి ఉంది. ఇందుకు తెలంగాణలో అడుగు పడాలి. అప్పుడు దేశమంతా తెలంగాణ మోడల్ అని అభినందిస్తారు. రైతులు కూడా కష్టపడడానికి మరింత ముందుకు వస్తారు. ఈ దిశగా రేవంత్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలి.

## బిల్కిస్ బానో కేసులో దోషులకు షాక్

### బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

న్యూఢిల్లీ,జూలై19: బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్ వచ్చేవరకు తమకు బెయిల్ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్ భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బానో సుప్రీం తలుపుతట్టారు. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ.. వారి విడుదల చెల్లదని జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.



ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

మొదటిపేజీ తరువాయి..

గ్రూప్-2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు. గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు. ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

మొదటిపేజీ తరువాయి..

మేర వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు గాయపడిన వారిని స్థానిక మల్లారెడ్డి హస్పిటల్ కు తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారు అతి వేగమే ప్రమాదానికి కారణం అని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పెద్దవాగుకు భారీ గండి

### వరద ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు

మొదటిపేజీ తరువాయి..

తెలియక పరుగులు తీశారు. గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో సహాయక చర్యలకు వీలు లేకుండా పోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉన్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరులో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 43 అడుగులు వరద వస్తే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. 48 అడుగులకు వస్తే రెండు, 53 అడుగులకు వస్తే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. గోదావరి ప్రాంతంలో వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గజ ఈతగాళ్లు, పడవలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపుచర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువన ఉన్న చత్తీస్‌గఢ్‌లో జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. హైదరాబాద్‌లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఇవాళ, రేపు ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శనివారం ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చు. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు



కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.

దీంతో శుక్రవారం 24 గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువన గోదావరికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60,297 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తోంది. ప్రాజెక్టులో క్రమేపీ వరద ఉధృతి పెరుగుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉపేందర్ తెలిపారు. మరో పక్క చింతవాగు, పగిడి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దక్షిణ, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనం గా మారింది. రానున్న 12 గంటల్లో ఇది వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్‌అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.

## వ్యవసాయాన్ని నిర్లక్ష్యంచేసిన గత ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. చెప్పిందే చేస్తాము చేసేదే చెబుతామనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామని తెలిపారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆర్ఎస్ నాయకుల మాటలు ఉన్నాయని విమర్శించారు. రైతు ఆదాయం పెరగడానికి ఆయిల్ ఫామ్ సాగు తోడ్పడుతుందని అన్నారు. రూ.170 కోట్ల వ్యయంతో పెద్దరాత్ పల్లిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 250 మందికి ప్రత్యేక్షంగా 500మందికి పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి టేలండ్ ప్రాంత రైతులకు నీరు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని.. చేసి



రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు చూపెడతామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రుణమాఫీతో ప్రతిపక్ష నాయకుల నోళ్ళు మూతపడ్డాయని పేర్కొన్నారు. 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేసే బాధ్యత తమదని అన్నారు. 7 నెలల నుంచి ప్రతిపక్షాలు ప్రతి పనికి అడ్డుపడుతు న్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రుణమాఫీపై కేటీఆర్, బండి సంజయ్ అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక లక్ష కూడా మాఫీ చేయలేదని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోలేదని మంత్రి మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయల అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.170 కోట్లతో నిర్మించే ఫామాయిల్ కంపెనీలో 250 మంది యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యాక్టరీలో ఎంప్లాయిమెంట్ కల్పిస్తూ నేరుగా 500 మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తామన్నారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పెట్టే యాజమాన్యానికి రైస్ బ్రాండ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మించాలని కోరామని తెలిపారు. 100 కోట్ల రూపాయలతో ప్రతిరోజు 350 టన్నుల ఉత్పత్తికి 120 మంది యువతకు ఉపాధి కల్పిస్తామని కంపెనీ యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రైస్ బ్రాండ్ ఆయిల్ నిర్మాణానికి ముందుకు వచ్చిన కంపెనీ యాజమాన్యానికి ప్రాంత రైతుల పక్షాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటుకు సర్వే కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

## వినుకొండలో వైఎస్ జగన్ పర్యటన

అమరావతి,జూలై19 ): ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారినప్పటి నుంచి హత్యలు, దాడులు, అకృత్యాలు పెరిగిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వైసీపీ అధ్యక్షుడు లేఖ రాశారు. ఇప్పుడీ లేఖపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పాలన కోసం వినియోగించాల్సిన అధికార యంత్రాగాన్ని ప్రత్యర్థులను వేధించడానికి వాడుతున్నారని అందులో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యంత్రాంగాన్ని పూర్తిగా రాజకీయ వేధింపుల కోసం వాడుతున్నారని ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నడి రోడ్డుపై ఓ యువకుడు హత్య ఉదంతాన్ని వివరించారు. ప్రజలతోపాటు అఖిల భారత సర్వీస్ ఉద్యోగులకు కూడా వేధింపులు తప్పడం లేదని ఇప్పటి వరకు దాదాపు 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని తెలిపారు. ప్రధాని మోదీకి గురువారం రాత్రి లేఖ రాసిన జగన్ అందులో ఏం ఫిర్యాదు చేశారంటే....' ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపైగా వ్యక్తులపై హత్యాయత్నాలు జరిగాయి. ప్రభుత్వ వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యాయత్నం చేశారు. వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. ముఖ్యంగా ఊళ్లలో టీడీపీ అరాచకాలు భరించలేక పాతికవేల కుటుంబాలు ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాయి. రోజూ జరిగే దౌర్జన్యాలు, దోపిడీలు, దాడులు సరేసరి' అని లేఖలో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని టార్గెట్ చేసుకొని మాత్రమే పాలన సాగుతోంది. ప్రజలకు మేలు జరిగే పాలన అందివ్వడం లేదని ఆరోపించారు జగన్. రాజకీయాల్లో వైసీపీ అనే పార్టీ ఉండకూడదనే లక్ష్యంతోనే దాడులు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రభుత్వ పెద్దల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అంతా ఏకమైన ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు నుంచే రెడ్‌బుక్ పేరుతో అధికారులను, ప్రత్యర్థులను బెదిరించారని ఇప్పుడు దాన్నేఅమలు చేస్తున్నారని ఆరోపించారు జగన్. చాలా ప్రాంతాల్లో రెడ్‌బుక్ హోర్డింగ్స్ పెట్టి మరీ దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులు చేయాలని శ్రేణులకు సంకేతాలు ఇవ్వడం, అడ్డుకోవద్దని అధికారులకు సూచనలు రెండూ ఒకే సారి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆంధప్రదేశ్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరిగిన ఘర్షణలపై కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దిగజారుతున్నాయని ఇక్కడ వాస్తవ స్థితిగతులు వివరించేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ప్రధానమంత్రిని జగన్ కోరారు. ఏపీలో రాజ్యాగబద్ద సంస్థలు సక్రమంగా పని చేయడం లేదని ప్రజలకు రక్షమ లేకుండా పోయిందని భయానక వాతావరణం ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి నేటి వరకు వైసీపీ కార్యకర్తలతోపా ఓటు వేయని వారీపై, ఆస్తులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. వైసీపీ తరపున పోటీ చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలకే రక్షణ లేకుండా పోయిందని వారిపై కూడా దాడులు జరుగుతున్నాయని వివరించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి నివాసం వద్ద జరిగిన ఘటనలు ప్రధానమంత్రికి వివరించారు జగన్. ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న టీడీపీ శ్రేణులను అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిశ్చేష్టులై ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపీలకే రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజలపై దాడులు చిన్నారులపై అఘాయిత్యాలు నిత్యకృత్యమైపోతున్నాయని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఉన్మాదులు రెచ్చిపోయి ప్రత్యర్థులపై పగ సాధిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఏపీని విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దామని... శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కాపాడామన్నారు జగన్. ఇప్పుడు హత్యలు, మానభంగాలు, కక్షపూరిత దాడులు తప్ప ప్రజలకు జరుగుతున్న మేలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండలో రెండు రోజుల కిందట దారుణ హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రషీద్ తల్లిదండ్రులు హత్యపై అనుమానాలు వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షల కారణంగా హత్యలు చేశారని చెబుతన్నారని.. కానీ రాజకీయ కక్షల కారణంగానే హత్య చేశారని రషీద్ తల్లి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. హంతకుడు జిలానీ కాల్ రికార్డులు తీస్తే .. ఎవరెవరితో మాట్లాడారో స్పష్టత వస్తుందన్నారు. రషీద్ హత్య వెనుక కుట్ర ఉందని.. ప్రధాన నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేవన్నారు. నిందితుడు జిలానీకి టీడీపీతో సంబంధాలు ఉన్నాయని ఆయుధం సరఫరా చేసిన వ్యక్తి పేరు చెప్పినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## అమ్మబడి ఆదర్శ పాఠశాల లో నాసిరకమైన పనులు చేస్తున్న కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలి

వాంకిడి, జులై 19(ప్రజాజ్యోతి )

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో అమ్మబడి ఆదర్శ పాఠశాలలకు ప్రభుత్వం లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయించింది, అయితే దానిని టెండర్ వేసి కాంట్రాక్టులకు ఆ పనులు అప్పచెప్పింది, కాంట్రాక్టులు నాసిరకమైన మెటీరియల్ తీసుకొని పనులు చేస్తున్నారు, ఎలక్ట్రికల్ పైపులు, త్రాగునీటి కోసం నల్లలు మరియు పైపులు, సిమెంటు, కాంక్రీట్ ,ఇలా అన్ని నాశరకమైన వస్తువులే వాడుతూన్నారు, బడ్జెట్ ను వృధా చేస్తున్నారు, గోడల నిర్మాణం చేసిన్నారు,కానీ నీటితో క్యూరిఫైడ్ చేయడం లేదు, రాజులగూడ




గణేష్పూర్ పాఠశాలలో డివైఎఫ్ఐ గా సందర్శించగా కాంట్రాక్ట్ పాత భావనలకు అటాచ్ చేస్తూ గోడలను నిర్మిస్తున్నారు, నాసిరకమైన కట్టడాలు నాణ్యత లేని పనులు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్నారు, ప్రభుత్వం పాఠశాలను అభివృద్ధి చేయాలని బడ్జెట్ కేటాయిస్తే కొంతమంది కాంట్రాక్టులు వారి స్వార్థం కోసం నాసిరకమైన పనులు చేస్తు బడ్జెట్ ను వృధా చేస్తున్నారు, కొన్ని పాఠశాలలో ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు, విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న భవనాల నిర్మాణం పూర్తి చేయడం లేదు, పైగా ఇప్పుడు భవనాల పనులు కాంట్రాక్టులు చేస్తూ ఉంటే సిమెంటు మరియు ఇతర సామాగ్రులు ఆ భవనంలో ఉంచడం ద్వారా విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి, టెండర్ తీసుకున్న టెండర్ తీసుకున్న కాంట్రాక్టులు అమ్మ బడి ఆదర్శ పాఠశాల నిర్మాణాలను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు,వారి పైన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము, లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, మండల నాయకులు విలాస్, శంకర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు,

## మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలి.

**సంక్షేమ హాస్టల్ లో మౌలిక సదుపాయాలను కల్పించాలి.**

**సంక్షేమ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలి.**

**ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి దిగంబర్.**

నిర్మల్ జులై 19 ( ప్రజా జ్యోతి )

శుక్రవారం రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ –( ఎస్ఎఫ్ఐ ) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా




దిగంబర్ మాట్లాడుతూ విద్యార్థులకు సరైన బాత్రూం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అదేవిధంగా హాస్టలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ కూడా విద్యార్థులకు దోమతెరలు, బెడ్ షీట్లు, మరియు తదితర వస్తువులు అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దాంతోపాటు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్ . రాహుల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి క్యాడర్ మొత్తం సిద్ధం కావాలి

**ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్.**

నిర్మల్ జులై 19 ( ప్రజా జ్యోతి

శుక్రవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బీజేఎల్పి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు అంజి






కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రభరి అల్జాపూర్ శ్రీనివాస్ లు హాజరై మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పై ప్రజల్లో నమ్మకం ఉందని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని మెజార్టీ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ప్రజల్లో స్థానిక సమస్యలపై ప్రజల పక్షాన పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసీమ రాజు, పడిపెల్లి గంగాధర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్డ,గంగారెడ్డి ,రవి పాండే, హరినాయక్ ,జడ్పిటిసి రమణారెడ్డి ,రమేష్ ,ఎంపీపీలు రామారావు, రమేష్ ,జిల్లా పాదాధికారులు మరియు అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై బిజెపి ఉద్యమం:మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

బెల్లంపల్లి,జూలై 19(ప్రజా జ్యోతి)

తాండూర్ మండలంలోని స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యచరణ తీసుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా



బిజెపి తాండూర్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన స్థానిక సురభి గోదా క్షేత్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి పాల్గొని మాట్లాడారు మండలంలోని గ్రామపంచాయతీలలో సమస్యలు పరిష్కరించాలని డ్రైనేజ్ స్ట్రీట్ లైట్స్ కార్మికుల వేతనాలు ఇప్పుడు మరియు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం అండర్ బ్రిడ్జ్ లలో నీరు నిల్వ బుధవారం సంతలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని అర్హులైన పేదవారికి ప్రభుత్వ భూములు ఇవ్వాలని మండల కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది

ఈ సమస్యలపై మండల కార్యవర్గం తరఫున ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ తీసుకోనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి సీనియర్ నాయకులు తుకారం,సిద్ధమల్లేష్,మండల ఉపాధ్యక్షులు పుట్ట కుమార్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, నాయకులు తుపాకుల చంద్రయ్య నాగభూషణ్,దుర్గ చరణ్,ఏమూర్ల ప్రవీణ్, కోటి నరేష్,పుప్పాల మహేష్,శంకర్, రమేష్,ఎండి వసీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా మరియు అమ్మకం కేసులలో ఉన్న వారికీ కౌన్సిలింగ్

**తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోతే ఎంతటి వారైనా ఉపేక్షించే లేదు.. పీడీ యాక్ట్ తప్పదు: డీసీపీ ఎ. భాస్కర్**

బెల్లంపల్లి,జూలై 19(ప్రజా జ్యోతి)

రామగుండం యం.శ్రీనివాస్, ఐ.పి.యస్.,(ఐ.జి.పి.) కమిషనర్ ఆఫ్ పోలీస్, ఆదేశాల ప్రకారము మంచిర్యాల డి.సి.పి. ఎగ్గడి భాస్కర్ మంచిర్యాల జిల్లా లో గత మూడు సంవత్సరాల నుండి గంజాయి అక్రమ రవాణా మరియు అమ్మకం చేసినటువంటి వ్యక్తులను శుక్రవారం రోజున మంచిర్యాల డి.సి.పి., కార్యాలయము కి పిలిపించి వారి కుటుంబ సభ్యుల సమక్షములో కౌన్సిలింగ్ నిర్వహించి ఇక ముందు ఇలాంటి నేరాలు చేయకూడదని హెచ్చరించడం జరిగినది. మరియు ఇట్టి వ్యక్తులపై హిస్టరీ షీట్ నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి, మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘాతో పాటు గతంలో ఎన్డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై పి ఐ టి , ఎన్ డి పి ఎస్ పి.డి.యాక్టు కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. సాధారణ పి.డి.యాక్టు లో ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుంది, కానీ ఐ టి , ఎన్ డి పి ఎస్ పి.డి, పి.డి.యాక్టు లో రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా, అమ్మకాలు వినియోగం జరుగకుండా చూడాలని అధికారులను డీసీపీ



ఆదేశించడం జరిగినది. ఇట్టి కార్యక్రమము లో మంచిర్యాల, బెల్లపల్లి ఎసిపి లు శ్రీ ఆర్. ప్రకాష్, శ్రీ ఎ. రవికుమార్ మరియు సీఐలు యస్.ఐ.లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం

**గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత, డ్రగ్స్ని తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం : తాండూర్ సిఐ కుమారస్వామి**

బెల్లంపల్లి,జూలై 19(ప్రజా జ్యోతి)

మంచిర్యాల జిల్లా: తాండూర్ మండలం మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని యువత, విద్యార్థులు డ్రగ్స్కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా శుక్రవారం రోజు మాదారం టౌన్షిప్, మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామాలలో తాండూర్ సీఐ కుమారస్వామి



ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి మాట్లాడుతూ .. యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత మనస్సులపై ప్రభావం చూపుతుంది. గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా భావిస్తున్నారు ప్రస్తుతం యువత. విద్యార్థులు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. స్నేహితులు, దగ్గరివారు ఎవరైనా మత్తుపదార్థాలకు అలవాటు పడితె వెంటనే దూరంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు సైతం కలగడం, వ్యక్తులు తమను తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా ,సరఫరా ,విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందని ఒక్కసారి కేసు నమోదు ఐనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు నాశనం అయి ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు సూరం రవీందర్, యశోద, కాంగ్రెస్ నాయకులు కడారి రత్నాకర్ రావు , శ్రీనివాస్,కాపార్తి సుభాష్, కృష్ణ పెల్లి లక్ష్మణ్ , సుభాకర్, క్రాంతి, రాహుల్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల కు సిద్ధం కండి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం : ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో జూలై 19, (ప్రజా జ్యోతి)

రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేసిన






వాగ్దానాలు, హామీలు గ్యారంటీలు అన్ని కాంగ్రెస్ పార్టీ మోసాలకు ప్రతీకలు అని, రా నున్న సంస్థాగత ఎన్నికల కు కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని బిజెపి జిల్లా అధ్యక్షు డు బ్రహ్మానందం, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ లు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రైతు భ రోసా కానీ రుణ మాఫీ కానీ, 20 0 యూనిట్ల ఉచిత విద్యుత్ కా ని, అన్ని కూడా నెరవేర్చడంలో విఫలమయ్యిందని అన్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికల్లో ఓటర్లు ఈ పార్టీకి బుద్ధి చెబు తారని ఆయన అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మ నందం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే సంస్థ గత ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేటి ప్రతి కా ర్యకర్త రేపటి నాయకుడని, భా రతీయ జనతా పార్టీలో పనిచే సే నిమ్నస్థాయి కార్యకర్త కూడా అత్యున్నత స్థానాలకు ఎదిగే అవకాశం ఉంది అని అన్నారు. గత ఎన్నికల్లో మాదిరిగానే అధి కార పార్టీ మన పై ఎన్నో కక్షసా ధింపు చర్యలకు పాల్పడుతుం దని,మనమంతా ఐకమత్యంగా ధైర్యంగా నీతిగా నిజాయితీగా ప్రజల కోసం పనిచేయాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం తో పాటు జిల్లా నాయకులు ఆది నాథ్, వేణుగోపాల్, అంకత్ రమేష్, బోయర్ విజయ్, మ యూర్ చంద్ర, లాలా మున్నా, మానాజీ, దయాకర్, రత్నాకర్ రెడ్డి, క్రాంతి, ధోని జ్యోతి, సునం ద, సుభాష్, రవి, మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణ మాఫీ డబ్బులు త్వరగా రైతు ఖాతాలో జమ చేయాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో జూలై 19, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో ని తెలంగాణా గ్రామీణ బ్యాంక్, జిల్లా కేంద్రం సహకార బ్యాంకు, లిమిటెడ్ బ్రాంచ్, ఎస్బిఐ బ్యాం క్, అడేగాం (కే)లను శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. రా ష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫి చేసిన నేపథ్యంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా శుక్ర వారం వివిధ బ్యాంకులను ఆ కస్మికంగా తనిఖీ చేసి బ్యాంకు ల్లో జరుగుతున్న ప్రాసెస్ ను, రై తుల లిస్ట్ ను పరిశీలించి బ్యాం కులకు వచ్చిన రైతులకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా ఎ క్కువ మంది క్యూకట్ట కుండా తొందరగా ప్రాసెస్ పూర్తి చేసి వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని బ్యాంక్ మేనేజర్ ల ను ఆదేశించారు. అనంతరం ఇ చ్చోడ మండలం ఆడేగాం (కె) శివారులో 18 ఎకరాలలో సర్వే నెంబర్ 46 లో సమీకృత పాఠ శాలల భవనాల నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించి, వివరా లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందు లో తహసిల్దార్ తుకారాం, ఎం ఈ ఓ ఉదయ్ రావు, డిప్యూటీ తహసిల్దార్ రామారావు, సర్వే యర్ బాపు రావు, రెవెన్యూ ఇ న్స్పెక్టర్ హుసేన్, బ్యాంక్ మేనే జర్ లు, తదితరులు పాల్గొన్నా రు.





## ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు శురు

ఆదిలాబాద్ బ్యూరో జూలై 19, (ప్రజా జ్యోతి)

అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో పలు కా ర్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసేందుకు ఆదిలాబాద్ జిల్లా కు రానున్న సందర్భంగా ఏర్పా ట్ల పై జిల్లా పాలనాధికారి రాజ ర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తాతో కలసి కలెక్టరేట్ సమావేశ మం దిరంలో అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా





పాలనాధికారి మా ట్లాడుతూ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అదిలాబాద్ జిల్లా పర్య టన సందర్భంగా అన్ని ఏర్పా ట్లు పకడ్బందీగా నిర్వహించేం దుకు ఆయా శాఖలకు విధుల ను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో హెలిపాడ్ వద్ద షా మియానా, కుర్చీలు, బారికేడ్ ఏర్పాట్లు చేయాలని, రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్,ఎమ్మారై స్కానర్, కేజీబీవి హై స్కూల్, బంగారి గూడ, కమండార్ కం ట్రోల్ సెంటర్, మదర్ పౌల్ట్రీ యూనిట్ లను ఒకే చోట బటన్ క్లిక్ చేసి ప్రారంభిస్తారని, టిటిడి సి లో ఏర్పాటు చేసిన సమావే శానికి , లంచ్, తదితర ఏర్పాట్ల ను ప్రత్యేక శ్రద్ధ తో అధికారుల కు కేటాయించిన విధులు సక్ర మంగా నిర్వహించాలని, శాని టేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించా లని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ బందోబ స్తు పకడ్బందీగా ఏర్పాటు చే యడం జరిగిందని , సూపర్ స్పె షాలిటీ హాస్పిటల్ దగ్గర గట్టి పోలీసు బందోబస్తు తో పాటు అత్యవసరమైన వారిని మాత్ర మే లోనికి పంపించేందుకు చ ర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, పోలీస్, జిల్లా అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 15 నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పూర్తి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ బ్యూరో జూలై 19, (ప్రజా జ్యోతి)

వచ్చే ఆగష్టు 15 లోగా ప్రజావా ణి లో వచ్చిన పెండింగ్ దర ఖా స్తులను పరిశీలించి పరిష్కారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శుక్రవా రం ధరణి, ప్రజావాణి, అధిక వ ర్షాలపై తహసీల్దార్లు, సంబంధి త



అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా టెలి కాన్ఫరెన్స్ ని ర్వహించారు. శు క్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ధరణీ, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తు లను ఆగస్టు 15 నాటికి ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లే కుండా అన్ని మండలాల తహ సీల్దార్లు పూర్తి చేయాలని ఆదే శించారు. నిర్లక్ష్యం వహించ కుం డా పెండింగ్ దరఖాస్తులను పూ ర్తి చేయాలని అన్నారు. పెండిం గ్ దరఖాస్తుల పై మండలాల వారీగా అడిగి తెలుసుకున్నా రు. అధిక వర్షాల కారణంగా జర గబోయే నష్టాన్ని ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకో వాలని, ఎప్పటికపుడు అప్రమ త్తంగా ఉండాలని అధికారుల ను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫ రెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యా మల దేవి, తహసీల్దార్లు, సం బంధిత అధికారులు, తది త రులు ఉన్నారు.

## పెద్దకర్మ తెర్వి కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఇచ్చోడా జులై 19 (ప్రజా జ్యోతి):-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చొడ మండలంలోని దాబా కె గ్రామంలో జరుగుతున్న



జాధవ్ లక్ష్మణ్ పెద్దకర్మ తెర్వి కార్యక్రమంలో బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ పాల్గొని జాధవ్ లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవుడు సృష్టించిన ఈయొక్క సృష్టిలో ప్రతీ ఒక్కరూ భూమిని వదిలి వెళ్లక తప్పదని మన నుంచి దూరమైన వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన రాథోడ్ రాజేశ్వర్ ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, ఎంపీపీ ప్రీతం రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు ముండే పాండురంగ్, నెరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు గణేష్, ప్రకాష్, రమేష్,మాజీ సర్పంచ్ జాధవ్ భీంరావ్, శ్రీహరి, పెంటన్న, సూర్యకాంత్ పాటిల్, సూర్యకాంత్ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన:ఎమ్మెల్యే

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి )
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన గోవిందమ్మ అనారోగ్యంతో ఉండగా ఎమర్జెన్సీ వైద్యం కొరకు సీఎం రిలీఫ్



ఫండ్ /-60.000 వేల రూపాయల చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్వయంగా శుక్రవారం రోజున వారి ఇంటికి వెళ్లి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అయిజ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ డాక్టర్ మల్లు రవి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై19(ప్రజా జ్యోతి):
మొదటి నుంచి విద్యాపర్తిగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన వనపర్తి నియోజకవర్గం నేడు నిరుద్యోగుల పాలిట వర ప్రధాయినిగా మారనుంది. ఉన్నత చదువులను అభ్యసించి ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులను,నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని



వనపర్తి నియోజకవర్గ పరిధిలో రూ. 22 కోట్లతో ఐటీ టవర్ నిర్మాణానికి,శ్రీరంగాపురం మండలం కంబల్లాపురం,తాటిపాముల గ్రామ శివారులలో 600 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాలకు సంబంధిత శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ,ఎంపీ డాక్టర్ మల్లురవిలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రతిపాదనలు అందించారు. అందుకు సానుకూలంగా స్పందించిన వారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే నిర్మాణాలను వేగవంతంగా మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపినట్లు వనపర్తి ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో రాష్ట్రస్థాయిలోనే ముందు వరసలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

# మఖ్తల్ లో ఐచర్ ట్రాక్టర్ షోరూం సక్సెస్ఫుల్ వేడుకలు

## -మఖ్తల్ లో ఐచర్ ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 19 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో ఐచర్ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభించి అతి తక్కువ కాలంలో ఎక్కువ మొత్తంలో ట్రాక్టర్లు కొనుగోలు కావడంతో ఐచర్ షోరూం ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సతీష్ మాచి రాజు మఖ్తల్ కు విచ్చేసినందుకు మఖ్తల్ ఐచర్ షోరూం యజమాని ప్రభాకర్ రెడ్డి 60 కి పైగా ఐచర్ ట్రాక్టర్లతో మఖ్తల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా ఐచర్ షోరూం ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సతీష్ మాచి రాజ్ జండా ఊపి ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఐచర్ షోరూం ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సతీష్ మాచి రాజు,మఖ్తల్ షోరూం ప్రభాకర్ రెడ్డి రైతులకు ఐచర్ ట్రాక్టర్లను డెలివరీ చేశారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల అవసరాలు కనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను సులభంగా చేయడానికి ఈ ఐచర్ 480 ఫోర్ వీల్ వ్యవసాయ పనులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఇటి కార్యక్రమంలో రైతులు, ఐచర్ కంపెనీ అధికారులు, మక్తల్ ఐచర్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న పల్లె గడ్డ తండా గిరిజనులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై19:
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో పల్లె గడ్డ తాండ లో సీఎం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ విడతల వారీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసినందుకుగాను కృతజ్ఞతగా పల్లె గడ్డ తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవ సంఘ్ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు మరియు మద్దూర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ నాయక్ మండల ఎస్ టీ సెల్ అధ్యక్షులు లక్ష్మన్ నాయక్ తాండ అధ్యక్షులు కిష్ట్యా నాయక్, మాజీ వార్డ్ మెంబెర్స్ రాజు నాయక్,చందర్ నాయక్,జయరాం నాయక్,చంద్ర్య నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తుళచ్య నాయక్ లక్ష్మన్ నాయక్,అంజిల్య నాయక్,భోజ్య నాయక్,నార్య నాయక్,అనిల్ నాయక్,వెంకటేష్



నాయక్,కిషన్ నాయక్,రవి నాయక్ నీల్య నాయక్,తాండ రైతులు మహిళలు పాల్గొనడం జరిగింది తదితరులు పాల్గొన్నారు...

# అమ్మ మాట... అంగన్వాడి బాట

## -చిన్నారి పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించండి: సిడిపిఓ సరోజిని

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 19 (ప్రజా జ్యోతి):
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నాము అని



సిడిపిఓ సరోజిని అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో గల పదవ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సరోజిని పాల్గొని పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వార్డు నందు ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో ఉన్న రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఏ డబ్ల్యుసి ఫ్రీ స్కూల్,టెంటెబుల్ వర్క్ బుక్స్, ఫ్రీ స్కూల్ మెటీరియల్,స్కూల్ రెడినెస్, యాక్టివిటీస్,డెవలప్ మెంట్,అసెస్మెంట్ కార్డులు వారి డెవలప్మెంట్ ను అంచనా వేయడం గురించి పిల్లల తల్లిదండ్రులకు ఆమె వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించిన పిల్లలను ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ కొరకు వారికి స్కూల్ సర్టిఫికెట్ లు జారీ చేయడం జరుగుతుందన్నారు. కావున చిన్నారి పిల్లలను కచ్చితంగా ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని మక్తల్ ఐసిడిఎస్ సిడిపిఓ సరోజిని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి, బ్లాక్ కో ఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చెయ్యాలి

## దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర, జులై 19 (ప్రజాజ్యోతి)
తెలంగాణ వ్యాప్తంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం చాలా సంతోషకరమని, అర్హత ఉండి 1 లక్ష వరకు రుణం ఉన్న రైతులకు ఇంకా రుణమాఫీ జరుగలేదనీ, పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం భూత్పూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో జీవోలు ఒకలాగా ఉన్నాయనీ, ముఖ్యమంత్రి మాటలు మరోలా ఉన్నాయనీ, అధికారులు జీవోల ప్రకారం పని చేస్తారనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రుణమాఫీ ద్వారా 39 లక్షల మంది రైతులకు లబ్ది జరిగిందని గుర్తుచేశారు. కేసీఆర్ వర్షాకాలం ప్రారంభానికి ముందే జూన్ మొదటి వారంలో రైతుబంధు నిధులు రైతుల ఖాతాలలో జమ చేసేవారని, ఇప్పుడు రైతు భసరోసాను ఆపి, ఆ నిధులతో ఋణ మాఫీకి ఆంక్షలు విధిస్తూ వినియోగిస్తున్నారనీ విమర్శించారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అయితే రైతులకు రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాలలో వెయ్యాలనీ, అదే విదంగా ఆగస్టు 15 లోపు 6 గ్యారంటీలు, 13 హామీలను అమలు చేయాలని, పాసు బుక్ ఉన్న ప్రతి రైతుకి రుణ మాఫీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉంటూ అందరి రైతులకు రుణమాఫీ అమలు అయ్యే వరకు పోరాడుతుందనీ వివరించారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఎవరైనా రైతులకు లక్షలోపు రుణమాఫీ కానట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ, బ్యాంక్ అధికారులను, సంప్రదించాలని, లేని పక్షంలో గ్రామాలలో ఉన్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు.. సీఎం రేవంత్ రెడ్డి

- వరంగల్ డిక్లరేషన్కు కట్టుబడి రుణమాఫీ
- గత ప్రభుత్వంలో రైతులకు మోసం చేశారు
- రైతులకు 31 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుంది
- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ జులై 19( ప్రజా జ్యోతి ప్రతినిధి)

వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి, రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో ప్రకటించడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏకాకాలంలో 2 లక్షల రుణమాఫీ సందర్భంగా రైతుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఎడ్ల ర్యాలీలో అచ్చంపేట ఎమ్మెల్యే పాల్గొని, పట్టణ ప్రజలకు రైతులకు అభివాదం చేశారు. ముందుగా ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ చిత్రపటాలకు ఆయన క్షీరాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద రుణమాఫీ సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 మాసాల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు తెలంగాణ రాష్ట్రంలో 31 వేల కోట్లతో మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, విడతల వారీగా మూడు దశల్లో ఆగస్టు మొదటి వారంలోనే రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ వివరించారు. గత టిఆర్ఎస్ పాలనలో ఏకకాలంలో లక్ష్యా రూపాయల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి రైతులకు మోసం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కిందని వంశీకృష్ణ ఆరోపించారు. కాగా దేశ చరిత్రలోనే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శ ప్రమాణికంగా మారిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రైతుల



పక్షపాతిగా రైతు బాంధవుడిగా సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేసి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల జీవితాల్లో వెలుగులు నింపారని తద్వారా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజానికం ద్వారా కృతజ్ఞతలు తెలుపుతూ నా తరపున సీఎం రేవంత్ రెడ్డికి పాదాభివందనాలని తెలిపారు. గతంలో 2006లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి జిల్లాల్లో 16 వేల కోట్ల రుణమాఫీ చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేయడం ద్వారా పల్లె పట్టణం తేడా లేకుండా ఎద్దుల బండి ర్యాలీతో వచ్చి సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తూ పండుగ వాతావరణం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రజాపాలన ప్రభుత్వమని మాటకు కట్టుబడి మడపతిప్పని కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకుడు లాయర్ రాజేందర్, గోపాల్ రెడ్డి, మాధవరెడ్డి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# కోస్గి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై 19:నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం జిల్లాలోని కోస్గి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులు, గర్భిణీలతో మాట్లాడి అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలతో ఉన్న మాత శిశు సంరక్షణ కార్డులను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కేంద్రంలోని స్త్రీల వార్డులో మంచాలపై బెడ్ షీట్లు లేకపోవడం, వార్డు అంతా అపరిశుభ్రంగా ఉండడం చూసిన కలెక్టర్ అక్కడి మెడికల్ ఆఫీసర్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి అవసరమైన మందులు ఉన్నాయా ? లేదా అని అడిగి ఏ ఏ మందులు అవసరమో ఇండెంట్ రాసి ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. ఆసుపత్రికి సంబంధించిన ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ల రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి నిర్దేశించిన ప్రసవాల జాబితాను కలెక్టర్ పరిశీలించి చిన్న చిన్న కారణాలతో జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయరాదని మెడికల్ ఆఫీసర్ కు చెప్పారు. కాన్పుల సంఖ్య ఎందుకు తక్కువ ఉన్నాయని వైద్యురాలిని, వైద్య సిబ్బందిని నిడదీశారు. ఈ డీ డీ క్యాలెండర్ ను ఫాలోఅప్ చేసుకోవాలన్నారు. పాముకాటు బాధితులను కూడా జిల్లా ఆస్పత్రికి ఎందుకు రెఫర్ చేశారని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకుంటే రిఫర్ చేసే పరిస్థితి ఉండదన్నారు. రిజిస్టర్ల నిర్వహణతో పాటు మెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరు కూడా సక్రమంగా లేక పోవడానికి గమనించిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. డాటా ఎంట్రీని క్రమం తప్పకుండా చేయాలన్నారు. అనంతరం మండలంలో రైతు రుణమాఫీ పొందుతున్న రైతుల జాబితాపై మండల వ్యవసాయ అధికారితో చర్చించి,ఎంతమంది రైతులకు రుణమాఫీ డబ్బు జమ అయిందని అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కను నాటిన కలెక్టర్ కోస్గి మార్గంలో రోడ్డు పక్కన అవెన్యూ ప్లానింగ్ టేషన్ ను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. లక్ష్యం ప్రకారం మొక్కలు నాటకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సంబంధిత సిబ్బందిని సున్నితంగా హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కోసిగి మండలంలోని బోగారం జిల్లా పరిషత్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. 8, 9, 10 వ తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. 8వ తరగతి విద్యార్థులతో సాంఘిక శాస్త్రంలోని ధ్రువ ప్రాంతాల పాఠ్యాంశాన్ని విద్యార్థులతో చదివించారు. కొంతమంది విద్యార్థుల అనుపస్థితి ( అబ్సెంట్) పై ఆరా తీశారు. విద్యార్థులు పాఠశాలకు ఎక్కువ రోజుల పాటు హాజరు కాకపోతే క్లాస్ టీచర్ వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను పాఠశాలకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొందరు విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లేకపోవడాన్ని చూసి అందరికీ యూనిఫామ్ లు ఇవ్వలేదా అని పాఠశాల హెచ్ఎం ను ప్రశ్నించారు. ఒకరిద్దరు విద్యార్థులు తమ సైజు కు సరిపడా యూనిఫామ్ లు లేవని కలెక్టర్ కు తెలపడంతో స్పందించిన ఆమె వెంటనే వారి కొలతలు తీసుకుని యూనిఫామ్ లు కుట్టించి ఇవ్వాలని ఆదేశించారు. 6 వ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ అక్కడి డిజిటల్ తెర పై పాఠ్యాంశాలు బోధించే తీరును, విద్యార్థుల హోంవర్క్ ను పరిశీలించారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో 82 శాతం ఉత్తీర్ణత ఉందని, ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, పదో తరగతిలో కనీసం నలుగురు విద్యార్థులైనా 10 జీ పీ ఏ సాధించాలని ఆమె పదో తరగతి విద్యార్థులకు సూచించారు. తర్వాత పాఠశాల ఆవరణలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన కొళాయి, పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించారు. మద్దూర్, కోస్గి మండలాల్లోని పాఠశాలలన్నింటిలో వారం రోజులలోపు నిర్మాణ పనులన్నీ పూర్తిచేయాలని ఏఈని ఆదేశించారు. అదే పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. కాగా జిల్లా పరిషత్ పాఠశాలలోనే ప్రాథమిక పాఠశాలను కొనసాగించడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అక్కడే ఉన్న గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మన ఊరు - మనబడి ద్వారా ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు జరిగాయని, ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా కొత్త పనులు చేస్తున్నారని, ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయించేందుకు ప్రయత్నిస్తానని గ్రామ పెద్దలకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. చివరగా కోస్గి ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి దరఖాస్తుల అప్ లోడ్ ను పర్యవేక్షించారు. గృహజ్యోతి, 500



గ్యాస్ సిలిండర్ రావడంలేదని ఫిర్యాదులు ఉన్నాయని,వాటిని పరిష్కరించాలని అక్కడి సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లను ఆమె ఆదేశించారు. స్వయంగా కలెక్టరే ల్యాబ్ ట్యాప్ లో రెండు దరఖాస్తులను అప్ లోడ్ చేశారు. రోజుకు ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని,ఎన్ని అప్ లోడ్ చేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న తహసిల్దార్ శ్రీనివాస్ తో ధరణి దరఖాస్తుల పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్ ఎప్పటికప్పుడు ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి ఎంపీడీవో జయలక్ష్మి, గుండుమల్ తహసిల్దార్ భాస్కర స్వామి,పి ఆర్ ఏ ఈ విలోక్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 19(ప్రజా జ్యోతి) :సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి అధ్యాపకులకు హామీ ఇచ్చారు. శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలో గల మత్స్య కళాశాలను వనపర్తి ఎమ్మెల్యే. తూడి



మేఘారెడ్డి సందర్శించారు. కళాశాల అధ్యాపకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య డంపింగ్ యార్డ్,విద్యార్థులకు రాకపోకలకు సంబంధించి బస్ స్టాప్,కళాశాలకు రహదారి,స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించాలని అధ్యాపకులు ఎమ్మెల్యేను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కళాశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంకు సంబంధించిన ప్రతిపాదనలను తయారుచేసి ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఉద్యోగం కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మత్స్య కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు సైతం ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన వారికి సూచించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన చేపలు పెంపకం పాండ్స్ ను ఆయన సందర్శించి చేపల పెంపకం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్,రాజశేఖర్, వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన గురుకుల ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 19 (ప్రజా జ్యోతి)
మఖ్తల్ మండలంలోని సంగంబండ సాంఘిక



సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న మాధవి ఇటీవల జరిగిన బదిలీ ప్రక్రియలో కొత్తకోటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని సంగంబండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆమెను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. గత ఆరేళ్లుగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా మాధవి అందించిన సేవలను ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న,సుధాకర్ రెడ్డి, ప్రియాంక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రుణం మాఫీ..రైతు ఖుషి..!



## రైతు వేదికలో రైతు ఋణ మాఫీ సంబరాలు


**మహాముత్తారం,జూలై 18. ప్రజాజ్యోతి** మండలంలోని బోర్లగుడెం రైతు వేదికలో రైతు ఋణ మాఫీ సంబరాలు 2024 మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 5700 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంచనంగా ప్రారంభించారు.ఈ పథకంలో భాగంగా ప్రతి రైతు కుటుంభానికి రెండు లక్షల వరకు ఋణ మాఫీ జరుగుతుందని తెలిపారు.మొదటి విడుతలో భాగంగా లక్షలోపు ఋణం ఉన్న రైతులకు గురువారం నుండి రైతుల ఖాతాలో డబ్బులు జమా చేయడం జరుగుతుందని అన్నారు.మిగిలిన వారికి మిగతా విడుతల్లో రెండు లక్షల వరకు ఋణ మాఫీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఏదైనా సమస్య ఉన్న రైతులు సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు తహశీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ శ్రీనివాస్ రావు వ్యవసాయాధికారి సతీష్ ఏఈఓలు అస్మా పుష్పలత శివకృష్ణ మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## జనగామ కవులకు ఘన సన్మానాలు



**జనగామ జూలై 19 ( ప్రజాజ్యోతి ):** గీత ఫౌండేషన్, తెలుగు భాషా చైతన్య సమితి సంస్థల సమన్వయంతో యాదాద్రి వైభవం 02 కవితా సంకలన ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా కవి సమ్మేళనంలో పాల్గొన్న జనగామ కవులను ఘనంగా సన్మానించారు..ఈ కవి సమ్మేళనం గురువారం హైదరాబాదులోని రవీంద్ర భారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైభవంగా నిర్వహించారు.కవి సమ్మేళనంలో జనగామ జిల్లాకు చెందిన కవులు పాల్గొని కవితా గానంలో యాదగిరీశుడిని కొలుచుకున్నారు. జనగామ నుండి కవులు లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందం, మసురం రాజేంద్రప్రసాద్, అంకాల సోమయ్య, జోగు సుదర్శనం పాల్గొన్నారు.

## కుండపోతగా కురుస్తున్న వర్షానికి ఇబ్బందులు



**జనగామ జూలై 19 (ప్రజా జ్యోతి):** జనగామ జిల్లా కేంద్రంలో కుండపోతగా కురుస్తున్న వర్షానికి బాలాజీ నగర్ లో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు. మోరీలు మరియు సరైన రోడ్లు లేక నిలిచిపోతున్న వర్షపు నీరు ఇబ్బందులకు గురి అవుతున్న స్థానికులు. ఈ సందర్భంగా కాలనీ వాస్తవ్యుడైన రెడ్డి సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి బాలాజీ నగర్ కాలనీలో మురికి నీరు మరియు వర్షం నీరు పోవడానికి మోరీలు నిర్మించాలని, అలాగే కాలనీవాసులకు ఇబ్బంది కాకుండా సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో వీధిలైట్లు లేకపోవడం రాత్రి అయితే దొంగల భయంతో పాటు పాములు,తేళ్ల బెడద ఉంటుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని మునిసిపల్ సిబ్బందిని కోరడం జరిగింది.

## దశదిన కర్మలో బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి మండలం జులై 19 ప్రజా జ్యోతి** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెంగల ఇందిర సోదరి బండి నిర్మల ఇటీవల మరణించగా,శుక్రవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పెరికేడ్ మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, గ్రామ పార్టీ అధ్యక్షులు మందపురి సతీష్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల సిబ్బంది న్యాయమైన కోరికలు నెరవేర్చాలి

**- పంచాయితీ సిబ్బంది మండల కమిటీఅధ్యక్షుడు నకరికంటి రామచందర్**

**పర్వతగిరి, జులై 19 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలంలోని 33 గ్రామపంచాయతీల సిబ్బంది తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని మండల కేంద్రంలో భిక్షాటన చేస్తు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయితీ సిబ్బంది మండల కమిటీఅధ్యక్షుడు నకరికంటి రామచందర్ మాట్లాడుతూ జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇంటింటా బిక్షాటన కార్యక్రమాన్ని చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా సిబ్బందిని పర్మినెంట్ చేసి 26000 జీతం చెల్లించాలని పిఎఫ్ మరియు ఈఎస్ఐ సౌకర్యాలను కూడా అందే విధంగా చూడాలని తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్డే కుమార్ ఈదుల వెంకన్న, చీదురు రజిని బాబు, సురేష్, మహేందర్, నరుకుడు వెంకట సోమయ్య, పద్మ, శ్రీకాంత్, పి మహేందర్, చంద్రకళ, గజ్జల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

---

* సంగెం మండలంలో రుణమాఫీ సంబరాలు..బైకు ర్యాలీ నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
* అన్నదాతల ఆనందం...అసత్యాన్ని సుసాధ్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
* నేరుగా రైతుల రుణ ఖాతాల్లో డబ్బు జమ
* ఆగస్టు చివరినాటికి రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ
* ఆపదలో ఉన్న వాడికి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
* రైతులకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నాం



**సంగెం జూలై19( ప్రజాజ్యోతి):** రుణమాఫీతో రైతులందరూ పండగ చేసుకుంటున్నారని ఏకకాలంలో రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే తొలిసారి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. రైతు డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రూపాయలు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు.శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంజారపల్లి గ్రామం నుండి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి బైక్ నడుపుతూ ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి అక్కడి నుండి బైక్ ర్యాలీ ప్రారంభించారు.అనంతరం కాపుల కనపర్తి రైతు సేవ సహకార సంగంను సందర్శించి రైతులకు అందుతున్నా సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ....2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారు రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నేడు నిలబెట్టుకుని రైతు ప్రభుత్వంగా నిరూపించుకుందని అన్నారు. గురువారం లక్ష రూపాయల వరకు రైతు రుణాలకు 7కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ప్రతి రైతుకు రుణవిముక్తి కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని,ఈనెలాఖరులోపు రూ.1.5లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేసి ఆగస్టు లోగా రూ.2లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేసి ఏకకాలంలో రైతు రుణాలు 2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంగా నిలిచిపోతుందని అన్నారు.మాట ఇస్తే తప్పని కుటుంబం గాంధీ కుటుంబం తల్లి సోనియమ్మ రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.కాంగ్రెస్ మాట ఇస్తే అది శిశాసనమని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని కొందరు ప్రభుత్వం పై బురదచల్లి ఎందుకు రైతులలో రుణమాఫీపై అపోహలు సృష్టిస్తున్నారని వాటిని రైతులలో అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వాస్తవాలు వివరించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ కి రైతులు అండగా ఉంటారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు ఒక భరోసా అని వ్యవసాయ రంగం అభివృద్ధికి మించిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వానికి మరొకటి లేదని,భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.రాబోయే కాలంలో ప్రభుత్వం రైతులకు మరింత అండగా నిలుస్తుందని రైతును రాజును చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ అంతిమ లక్ష్యమని అన్నారు.వ్యవసాయం మరింత లాభసాటిగా మారాలని అంతిమంగా రైతులు ఆర్థికంగా ఎదగడానికి రైతంగానికి ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు.రైతు రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరాడని దమ్ముంటే సవాల్ ను స్వీకరించి రాజీనామా చేయాలని లేకుంటే అసెంబ్లీ ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఏడు నెలల్లో మన ప్రభుత్వం సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందని రైతు రుణమాఫీతో మరో 31 వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలు ప్రజా రంజక పాలన అందించడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి,అధికార ప్రతినిధి జనగాం రమేష్,నాయకులు కందగట్ల నరహరి,గుమ్మడి హరిబాబు, నర్సింహానాయక్, గూడా కుమారస్వామీ,చెవ్వ మొగిలి, మహ్మద్ పాషా,రమేష్,గుండేటి ఎల్లయ్య,దబ్బేట సా రంగం,యూత్ నాయకులు ఆగపాటి రాజు,దండ నరేష్,శ్రీకర్, రియాజ్,చిరంజీవి,కావటి రాజు,ఉడుత అనిల్ యాదవ్,మహిళా నాయకురాళ్లు గుగులోత్ విరమ్మ,బిక్కిరెడ్డి సంధ్యారాణి,అప్పాల కవిత,మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

* రైతు రుణమాఫీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నాయకులు...
* రైతు రుణమాఫీ తో రైతన్నల ముఖంలో ఆనందం...
* రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం...
* తొలి విడత లక్ష వరకు రైతులందరికీ రుణమాఫీ జరిగింది...
* రైతు రుణమాఫీ కెసిఆర్ పదేండ్లలలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలకు చేసింది...



**ఏటూరునాగారం, జూలై 19(ప్రజా జ్యోతి)** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు గారు మాట్లాడుతూ...మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల కుప్పగా మార్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న సాయంత్రం నాలుగు గంటలకు తొలి విడత లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల ముఖంలో ఆనందం కనబడుతుందని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు రుణమాఫీ కేసీఆర్ పడేండ్లలలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలకే చేసింది, గత పడేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని దానికి ఉదాహరణగా కాళేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టంగా తెలియజేస్తున్నాము, కెసిఆర్ లక్షల కోట్ల దుర్వినియోగం చేశారు అయినప్పటికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది. రైతుల పక్షపాతి, అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ఉంటుందని తెలుపుతూ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారికి మంత్రిమండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్,టౌన్ అధ్యక్షులు ఎండి సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం,శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్,టౌన్ మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య,మాజీ సర్పంచ్ చేల వినయ్,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,ఫిషర్ మేన్ కార్యదర్శి చింతకింది రాజు, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, పడిదాల హన్మంత్,ఫరూక్,మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్,నెగరికంటి ముతేష్,నాగవత్ కిరణ్,చిప్ప అశోక్,గడ్డం మహేష్,పాగ పోలాబోయిన గోపాల్,నాగరాజు, కూరపాటి వేణు,ముజామిల్,ఈసం హరికృష్ణ,దుర్గం చెన్నేశ్వరరావు, చేరాలు,కందుకూరి రతన్,నాగరాజు, ఆలీ, జెగజం పుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలి

**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి**

**రాయపర్తి మండలం జులై 19 ప్రజాజ్యోతి:** రాయపర్తి మండలము కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ ప్రధాన సమస్యల పరిష్కా రం, అభివృద్ధిపై ముఖ్య నాయకుల సమీక్షలో భాగంగా గ్రామంలోని ప్రజల ప్రధాన సమస్యలు తెలుసుకొని ,తగు పరిష్కారాలు చూపుతూ,స్థానిక సంస్థల ఎన్నికలలో అవలభించాల్సిన విధి విధానాలు,వ్యూహాల,పై పార్టీ శ్రేణులకు, దిశా నిర్దేశం చేసిన నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూగ్రామంలో ఏ విధమైన సమస్యలు వున్న తమ దృష్టికీ తీసుకురావాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీలో కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుంధన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు.స్థానిక ప్రజలు ,నాయకుల నుండి విజ్ఞప్తులను స్వీకరించి,తగు పరిష్కారాలు చూపారు,స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అవంభించాల్సిన వ్యూహాల, విధి విధానాలపై దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మరియు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని అంత్యక్రియలలో బి.ఆర్.ఎస్ నాయకులు



**రాయపర్తి మండలం జులై 19 ప్రజా జ్యోతి** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలో మండల పార్టీ నాయకులు చందు మల్లేష్ తండ్రి, యూత్ నాయకులు చందు సతీష్ తాత, తెలంగాణ ఉద్యమకారుడు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చందు కొమురయ్య శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు.రాయపర్తి మండల మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి పీ. ఏ.సి.ఎస్ డైరెక్టర్ కుల్ల వెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుగులోతు తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి, జులై19 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని గుగులోతు తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చందు నాయక్ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు హాజరై తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని స్థానికులతో కలిసి నృత్యం చేశారు. తీజ్ ఉత్సవం గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతులు తమకు మంచి వరుడు కావాలని దైవాన్ని కోరుతూ భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు.గిరిజన యువతులు తొమ్మిది రోజులు అత్యంత నిష్టంగా ఉపవాసాలు చేస్తు...ఆకుకూరలు, సజ్జలు జొన్నల రొట్టలతో ఒకే పూట ఆహారం తీసుకుంటూ పూజలు చేస్తుంటారని పండుగలో భాగంగా తొలుత పుట్టమట్టిని తీసుకొచ్చి, వెదురుబుట్టలో దాన్ని వేసి ఆందులో గోధుమలు పోసి మొలకలు పెంచుతారని...అవి ఎంత పచ్చగా ఉంటే భవిష్యత్ లో అంత ఆయురోగ్యాలు, సంతోషాలు కలుగుతాయని మా గిరిజనుల నమ్మకం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు చందు మాట్లాడుతూ..ఉత్సవాల చివరి రోజున బుట్టల నుంచి మొలకలు వేరు చేసి పురుషుల తలపై పెడతారని వాటిని ఇళ్లకు తీసుకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆనంతరం మొలకలను బాజ భజంత్రీల నడుమ పాటలు పాడుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులు, కుంటలు బావులలో నిమజ్జనం చేస్తామని అన్నారు. తమ వెంట తెచ్చుకున్న ఫలహారాన్ని తండా వాసులతో పంచుకుంటామని యువతుల సోదరులు నీటితో యువతుల పాదాలు కడిగి నమస్కారం చేయడంతో పండుగ ముగుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు జాటోట్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు.. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ భాస్కర్ మండల మహిళా అధ్యక్షురాలు సువార్త,మండల మహిళా నాయకురాలు తోర్రి పద్మ.. గ్రామ పార్టీ అధ్యక్షుడు చందు, లావడ్యా భద్రాసింగ్, గూగులోత్ వీరన్న, నవీన్, సునీల్, సంతోష్, రమేష్, స్వామి, జూమ్లు, బద్రు నాయక్, మోహన్, శీను, సింగిలాల్, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వానలు సమృద్ధిగా కురవాలి.. పంటలు బాగా పండాలి..

**ఘనంగా మాల కులస్తుల వనభోజనాల కార్యక్రమం**



**పర్వతగిరి, జులై 19 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ అందరూ కలిసి రిజర్వాయర్ దగ్గరలో ఉన్న వనంలో మైసమ్మ తల్లికి పసుపు కుంకుమతో అలంకరించి కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడిగా గాజులు వస్త్రాలు సమర్పించి యాటపోతులను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గొడ్డు గోదా బాగుండాలి అధిక దిగుబడులు రావాలని అందరూ ఐకమత్యంగా ఉండాలి ఆరోగ్యంగా జీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజి వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, కుల సంఘం పెద్దమనుషులు నాదారపు నరసయ్య, చిదురు యాకయ్య, చెనమాల నరసయ్య, పటేల్ నవీన్, నాదారపు వెంకన్న, యాకయ్య , మహిళలు, యువతి యువకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మందర చెరువు తూము కుంగు పాటు

* మరమ్మతులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి బ్యూరో జూలై 19 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మందర చెరువు తూము వద్ద కట్ట కుంగుబాటుకు గురికావడంతో గ్రామస్తులు హుటాహుటిన మందర చెరువు వద్దకు చేరుకొని ఆ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి మందర చెరువు వద్దకు చేరుకొని తూము వద్ద కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి వెనువెంటనే మరమ్మత్తులకు ఆదేశించడంతో ఇరిగేషన్ అధికారులు లారీల సహాయంతో మట్టిని తరలించి కుంగిన ప్రాంతంలో మట్టి తో పూడ్చి వేయడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్య ఉందని చెప్పడంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షణీయం...

కొండమల్లేపల్లి జూలై 19 ప్రజా జ్యోతి:

గ్రామీణ ప్రాంత వైద్యులకు ట్రైనింగ్ తో పాటు సర్టిఫికెట్ అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు ప్రముఖ డాక్టర్ ఉట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు. 16 సంవత్సరాలుగా తమకు గుర్తింపు లేకపోయిందని తమను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## ప్రజాపాలన కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ ప్రారంభం

కొండమల్లేపల్లి, జూలై 19,ప్రజా జ్యోతి:

నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము




కొండమల్లెపల్లి లో ప్రతిరోజు ప్రజా పాలన కు సంబందించిన దరఖాస్తుల ఫిర్యాదులు స్వీకరించబడుతాయనిమండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు తెలిపారు.

## ఎస్ ఆర్ ఎస్ పి కి నీటిని విడుదల చేయాలి.

నాగారం జూలై 19 ప్రజా జ్యోతి.

ఎస్సారెస్పీకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల వెంకటేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం లో వర్షాలు అనుకున్న స్థాయిలో పడకపోవడంతో రైతులు ఎస్సారెస్పీ కాలువ నీళ్ల పైన ఆధారపడవలసి వస్తుందని అన్నారు. ఎస్సారెస్పీ నీటి విడుదల విషయంలో జాప్యం చేస్తే రైతులు ఒక సీజన్ పంటలు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. బోర్లు బావులు నీటిమట్టలు తగ్గిపోవడంతో సాగు కష్టంగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎస్సార్ ఎస్పీకి నీటి విడుదల చేసి మండల రైతాంగని ఆదుకోవాలని కోరారు.



## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షలు రుణమాఫీ అయిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న రైతులు

నేరేడుచర్ల జులై 19 (ప్రజా జ్యోతి)

నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామం బొడ్రాయి సెంటర్లో బైక్ ర్యాలీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో కి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంక రెడ్డి



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని రెండు లక్షల రుణమాఫీ చేశామని ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేదని మేము చెప్పిన ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తామని ఆయన అన్నారు నేరేడుచర్ల మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రహీం తదితరులు పాల్గొన్నారు

# మన వార్డుకు మన చైర్మన్

- అనే నినాదం తో భువనగిరి పట్టణ అభివృద్దే
- ధ్యేయం గా సాగుతున్న పరిపాలన
- మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు

భువనగిరి,జులై 19 (ప్రజాజ్యోతి)

మన వార్డు కు మన చైర్మన్ అనే కార్యక్రమం ప్రతిరోజు ఉదయం,6 గంటల నుండి ప్రతి వార్డులోని,ప్రతి,గల్లీ,గల్లీ తిరిగి ఆ ప్రాంతంలో సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారం కోసం కృషి,చేయడమే మనవార్డు కు మన చైర్మన్,అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మున్సిపల్,చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేను చేస్తున్న ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం,భువనగిరి మున్సిపల్ పరిధిలో,పట్టణంలోని వివిధ వార్డులలో,ఉన్న సమస్యలను గుర్తించి,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది,రాకుండా చూడాల నేదే,తన కర్తవ్యమనిపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ధ్యేయం తో ముందుకు సాగుతున్ననని అన్నారు. అలాగే చెత్తను బయట వేయకుండా ఆటో లకు, ఇవ్వాలని ప్రజలకు సూచించారు.పట్టణ ప్రజల యొక్క,కనీస సౌకర్యాలు అయిన మురికి కాలువల, నిర్వహణ,మరియు మంచినీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ ప్రజలు,ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరిం చాలని,మన వార్డుకు మన చైర్మన్ అనే కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందని. దీనికి ప్రజలు కూడా సహకరిం చాలని కోరారు. ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టకి తెస్తే పరిష్కారం, చేయడానికి సిద్ధం గా ఉన్నానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్



కమిషనర్,రామాంజుల రెడ్డి 23వ,వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మరియుఇంజనీర్ కొండలరావు,ఎస్ఐ ప్రసాద్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ జలసవ్వడి

### -ఆయకట్టులో రైతులకు చిగురిస్తున్న ఆశలు

నిడమనూరు,జూలై 19(ప్రజాజ్యోతి):

నాగార్జునసాగర్ శ్రీశైలం డ్యాంకు కృష్ణవేణి తరలివస్తోంది. దీంతో ఏడారిని తలపిస్తున్న కృష్ణా బేసిన్ కు జలకళ ఇప్పుడిప్పుడే వస్తోంది. జూరాల గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయడంతో తెలంగాణ పులకించింది. కృష్ణానది ఎగువన కురుస్తున్న వర్షాలతో వరద నీటి రాక మొదలవడంతో



రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కృష్ణా బేసిన్ లో ఎగువన కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని కీలక ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండు కుండలా మారాయి.కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వానలకు ఆల్మట్టి డ్యామ్ కు భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు చేరే అవకాశం ఉంది. సాగర్ ప్రాజెక్ట్ నీటిపారుల శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జూరాలకు 2,500 క్యూసెక్కుల ఇన్ వస్తుండగా..7,500 క్యూసెక్కులు దిగువకు విడిచి జల విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ప్రధాన ప్రాజెక్టు ఆల్మట్టికి 92,736 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది.

పూర్తి సామర్థ్యం 129 టీఎంసీలకు ఇప్పటికే నిల్వ 100 టీఎంసీలు దాటింది. దీంతో దిగువకు 65 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తి సామర్థ్యం 37 టీఎంసీలకు.. నిల్వ ఇప్పటికే 30 టీఎంసీలకు చేరింది. కృష్ణానదికి ఉపనది తుంగభద్రకు వరద కొనసాగుతోంది. 49,522 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 3,585 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. జల విద్యుదుత్పత్తిని ప్రారంభించి 22,166 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. జలాశయం పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలకు ప్రస్తుతం 33.62 టీఎంసీలున్నాయి. నాగార్జునసాగర్ లో 312 టీఎంసీలకు.. ప్రస్తుతం 122 టీఎంసీలున్నాయి. 21,481 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదవుతోంది.

-కాలువకు నీరు విడుదల

-జూలై చివరి నాటికి సాగర్ నిండే అవకాశం

జూరాలకు వరద భారీగా వస్తుండడంతో ఇప్పటికే విద్యుదుత్పత్తి ద్వారా నీరు వదులుతుండగా, రాత్రికి క్రస్ట్ గేట్లు ఎత్తేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపున తుంగభద్ర నుంచి శ్రీశైలానికి కూడా వరద వస్తుండడం, మరోవైపు శుక్రవారానికి జూరాల వరద వచ్చి చేరనున్నట్లు అంచనా వేస్తున్నారు. కేఆర్ఎంబీ (కృష్ణానదీ యాజమాన్య బోర్డు) ఆదేశాల మేరకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుదుత్పత్తి సాగిస్తూ 22,157 క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వరదలు ఇలాగే కొనసాగితే నాగార్జునసాగర్ కు మంగళవారం నాటికి వరద జలాల తాకిడి ఉండవచ్చని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. సాగర్ ఆయకట్టుకు వరుసగా గత వానాకాలం, యాసంగి సీజన్లలో క్రాప్ హాలిడే ప్రకటించడం, ఈసీజన్ లో ఇప్పటివరకు సరైన వరద లేకపోవడంతో ఈసారి కూడా ఆయకట్టు సాగుపై రైతుల్లో ఆందోళన నెలకొన్న సందర్భంలో తాజా వరద తాకిడితో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. నాగార్జునసాగర్ నుంచి కుడికాల్వకు 5,598 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ వరదను పరిశీలిస్తే, ఆల్మట్టికి ఎగువ నుంచి 81,333 క్యూసెక్కుల నీరు వస్తుండగా, దిగువకు క్రస్ట్ గేట్లు, పవర్ హౌజ్ ద్వారా 65వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆలమట్టి దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయానికి 55వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదవుతుండగా, 12గేట్ల ద్వారా దిగువ కృష్ణానదికి 37,260 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. జూరాలకు బుధవారం రాత్రికి దాదాపు 30వేల క్యూసెక్కుల వరద వస్తుందనే అంచనాతో గేట్లు ఎత్తేందుకు ఇరిగేషన్ అధికారులు సన్నద్ధమయ్యారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రస్తుతానికి వరదతాకిడి లేకపోయినా, జూరాల నుంచి విద్యుదుత్పత్తి మొదలవడంతోపాటు, క్రస్ట్ గేట్లు ఎత్తితే ఆ మేరకు శుక్రవారానికి వరద వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ వరదలు ఇలాగే కొనసాగితే మంగళవారం నాటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా ఇన్ ఫ్లో నమోదవుతుందని అధికారులు అంచనాతో ఉన్నారు.

-నాగార్జునసాగర్ ఎడమ కాలువ కుడికాల్వ నీటిని విడుదల

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఆంధ్ర ప్రాంతం పరిధిలోని కుడి కాల్వకు డ్యాం అధికారులు 5598 క్యూసెక్కుల తాగునీటిని రిలీజ్ చేశారు.

ఎడమ కాలువ నీటిని విడుదల

తాగునీటి అవసరాల కోసం ఎన్ఎస్పీ అధికారులు శుక్రవారం ఉదయం 8 గంటలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోవడంతో అక్కడ ఏర్పడిన తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు తాగు నీటిని విడుదల చేశారు నాగార్జునసాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312) టీఎంసీలకు గాను ప్రస్తుతం 504.40 లు అడుగులు(122.3596) టీఎంసీల నీరు నిల్వ ఉంది.హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం ఎస్ఎల్బీసీకి,(800)క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. సాగర్ కు ఎగువ నుంచి 22089 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 6682 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం.

నాగారం జూలై 19 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపీ పీఎంపీ వైద్యులకు



శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నాగారం మండల ఆర్ఎంపి పిఎంపి సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఆర్ఎంపి పిఎంపి ల సంఘం జోనల్ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల్ని గుర్తించి గ్రామాల్లో ఉన్న పేదవారికి వైద్య సహాయాలు అందేలాగా ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి ఉపయోగించుకోవాలని ఆలోచించడం గొప్ప విషయం అని అన్నారు. ఆర్ఎంపీలు గ్రామాలలో ఉనికిని కోల్పోతున్న సమయంలో ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపీల సంఘం నాగారం మండల అధ్యక్షులు తీగుళ్ళ ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి వెంకన్న వెంకటేశ్వర్లు నాగేష్ లక్ష్మణ్ ఉపేందర్ మహేష్ రమేష్ రవి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

- ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ మహిళా కళాశాల
- విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

కోదాడ టౌన్ జూలై 19 ( ప్రజా జ్యోతి)

ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడుకున్న సాంకేతికను విద్యను అందించే ఉమ్మడి జిల్లాలోని ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్లమా కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి




అవకాశాలు పొందవచ్చు అన్నారు కళాశాల నుండి డిప్లమా పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉ



న్నారన్నారు.విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మహిళా సాధికారత కు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు.విద్యార్థులు ఇష్ట పడి చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణా రావు,హెచ్ ఓడీ లు రమేష్ నరేశ్ రెడ్డి స్రవంతి,జనార్దన్,అధ్యపకు లు పాల్గొన్నారు.

## రైతులు సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి: సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి జులై 19(ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్సప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారని, మండలంలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి వలయాధికారి శ్రీను నాయక్ కోరారు.




శుక్రవారం ఎస్సై ఏడుకొండల తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ...సైబర్ నేరగాళ్లు పంపే లింకులను మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్సాప్ వారి కంట్రోల్ కీ వెళ్లి పోతుందన్నారు.అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళుతున్నది అన్నారు. దీని ద్వారా సైబర్ నేరస్థులు గూగుల్ పే, ఫోన్ పే, యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారని తెలిపారు. అందుకే ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదన్నారు. మీ వాట్సాప్ పనిచేయకుంటే వెంటనే రీ ఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరస్థుల చేతిలో బాదితులైతే వెంటనే 1930 కీ కాల్ చెయ్యాలని లేదా %ఝఝ.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% లో రిపోర్ట్ చెయ్యాలని సీఐ శ్రీను నాయక్ రైతులను కోరారు.

## రుణమాఫీ వోచ్చే.. రైతు ఇంట సంతోషం తెచ్చే..!

### ఖాతాలో డబ్బు చూసి మురిసిపోతున్న అన్నదాతలు

గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ మహాసభలో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ పథకం కింద ఆగస్టు 15 లోగా లక్ష లోపు రుణమాఫీ చేస్తా అన్న మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి




వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులు ఉన్నప్పటికీ.. వాటిని అధిగమిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ఎనిమిది నెలల కాలంలోనే రైతు రుణమాఫీ చేస్తూ నేడు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడంతో రైతులు బ్యాంకుల వద్దకు భారీగా చేరుకొని తమ ఖాతాలో డబ్బును చూసి మురిసిపోతూ రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పలువురు రైతులు ఒకరికొకరు ముచ్చటించుకుంటూ సంబరపడ్డారు. రైతుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా ఉంటుందని పలువురు రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి మాట హామీ అమలు చేసి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల..

నిడమనూరు, జూలై 19(ప్రజాజ్యోతి):

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు శుక్రవారం ఉదయం 8 గంటలకు అధికారులు నీటిని విడుదల చేశారు. తాగునీటి అవసరాల కోసం ఎడమ కాలువకు నీటిని విడుదల చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయింది. దాంతో పాలేరు రిజర్వాయర్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.దాంతో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటిపారుదల శాఖ అధికారులు ఎడమ కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రోజుకు 1000 క్యూసెక్కుల నీటి చొప్పున మూడు రోజులు విడుదల చేయనున్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికీ కూడా ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేశారు. రోజుకు 1000 క్యూసెక్కుల నీటి చొప్పున విడుదల చేయడం వల్లన తాగునీటి అవసరాలకు పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచించారు.



## బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారికి మొక్కును తీర్చుకున్న మున్సిపల్ చైర్పర్సన్

– గడ్డం ఇందుప్రియ



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 19.** శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి కుటుంబ సభ్యులతో మొక్కు తీర్చుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది అలాగే ఆషాడ మాసం పురస్కరించుకొని రాబోయే రోజుల్లో కామారెడ్డి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు కురువాలని కుటుంబ సభ్యులతో బల్కంపేట అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగింది.

### ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ రక్తదాతలు ప్రేరణకర్తల పురస్కారాలు

– రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన సేవలను అందిస్తున్న 70 మందికి ఈ అవార్డుల ప్రధానం

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 19** ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) తెలంగాణ విభాగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేలాదిమంది ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు రాష్ట్రస్థాయి ఉత్తమ రక్తదాతల మరియు ప్రేరణ కర్తల అవార్డుల కార్యక్రమాన్ని ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సహకారంతో శనివారం ముషీరాబాదులోని వైశ్య బాలుర హాస్టల్లో ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదాతలను అభినందించాలనే మంచి ఉద్దేశంతో ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అనిల్ కుమార్ యాదవ్,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ లు రావడం జరుగుతుందని అన్నారు. రక్తదాతల సేవలను గుర్తించి అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమూహం,కామారెడ్డి రక్తదాతల సమూహం తరఫున ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు కృతజ్ఞతలను తెలియజేయడం జరిగిందన్నారు.రక్తదాతలను అభినందించడానికి రావాలని అన్నారు.

## రైతుల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

– మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి జిల్లా (ప్రజాజ్యోతి) ప్రతినిధి బిబిపేట్ జూలై 19.** బీబీపేట్ మండలంలోని మాందాపుర్ గ్రామంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ సభలో యువనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరిట రుణమాఫి హామీ ఇచ్చారని రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ప్రకటించిన హామీ అమలు వల్ల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుందనీ పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు మండలములో 1లక్ష రూపాయాల వరకు వున్న 1689 రైతులకు రుణమాఫి డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు వైఎస్సార్ హయాంలో విద్యుత్ శాఖ మంత్రిగా షబ్బీర్ అలీ రైతుల సంక్షేమం కోసం గ్రామ గ్రామాన సబ్ స్టేషన్లు మంజూరు చేసి లో ఓల్టేజ్ సమస్య తీర్చిన ఘనత షబ్బీర్ అలీ కే దక్కుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో విజయ డైరీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెద్ద రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రంగు శ్రీనివాస్, రాజు రెడ్డి,దయానంద్ గౌడ్, భాస్కర్,స్వామీ,ప్రేమ్ చారి, శ్రీనివాస్, ఎల్లం, లింగం, సిద్దరాములు,మాణిక్యం, ఎర్ర రాములు,నర్సింహరెడ్డి, చంద్రారెడ్డి,బాల్ రాజయ్య, విజయ్, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిక్నూర్ సౌత్ క్యాంపస్లో వైద్య శిబిరం




**కామారెడ్డి జిల్లా దోమకొండ , 19 జూలై ( ప్రజా జ్యోతి)** బిక్నూర్ మండలం బి టి ఎస్ సమీపంలో గల సౌత్ క్యాంపస్ ఆవరణలోని బాలికల వసతి గృహంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ : ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో 91 మంది బాలికలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించామన్నారు . ఎనీమియా రక్తసంబంధం , సీజనల్ వ్యాధుల సమస్యలున్న బాలికలకు రక్త పరీక్షలకు సిఫారసు చేసామని తెలిపారు. 37 మందికి రక్తసంబంధిత పరీక్షలకు టి – హెచ్ యు బి కి సిఫారసు చేశామన్నారు. ప్రస్తుతం సీజనల్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, క్యాంపస్ ఆవరణలో నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యాదాద్రి , పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ సరిత పిట్ల , అధ్యాపక బృందం డాక్టర్ నారాయణ, రమాదేవి, బాలికల వసతి గృహ కేర్ టేకర్ హారిక , వైద్య ఆరోగ్య కార్యకర్తలు జ్యోతి, శ్రీలత, రజిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న రైతు రుణమాఫీ సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 19** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పాల్వంచ మండల కేంద్రంలో మరియు బీబీపేట మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్న రైతు రుణమాఫీ సంబరాలు మాచారెడ్డి గ్రామం నుండి గజ్యానాయక్ తాండ రైతు వేదిక వరకు వేలాది మంది రైతులతో ర్యాలీగా బయలుదేరి సంబరాల్లో పాల్గొన్నరు. అనంతరం ఎడ్ల బండిపై ఊరేగింపుగా పల్వంచలో మరియు బిబిపేటలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**ఈ సందర్భంగా షబ్బీర్ అలి మాట్లాడుతూ !**

నీతో రుణం తీరిపోయిందని అప్పు రైతుకు వీడ్కోలు చెప్పింది.గత ప్రభుత్వంలో రైతు కంట కారిన కన్నీటి బొట్టు నేడు ఆనంద బాష్పంగా రూపు మార్చుకున్నది. అన్నారు. నిరాశ అన్నదాతో నాకిక పని లేదని సెలవు తీసుకుంది. ప్రజా పాలనలో తమ ఆలనా పాలన ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటదన్న నమ్మకం రైతుల కళ్ళల్లో కనబడుతుంది. అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్లో జరిగిన రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామన్నారు అది నెటినుండే అమలు ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు...ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రుణమాఫీ హామీని నిలబెట్టు కున్నాం అని సగర్వంగా చెబుతున్నాంతున్నం మాట తప్పం మడమ తిప్పం కాంగ్రెస్ మాటే శిలాశాసనం రుణమాఫీ అమలులో తెలంగాణ దేశానికే రోల్ మోడల్అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు. ఆంధ్రా లో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం ఈ రైతు రుణమాఫీ తో ప్రజల్లో తెలిసిపోయింది మొదటి విడతగా కామారెడ్డి జిల్లాలో 235 కోట్ల 62 లక్షల 46,271 రూపాయల లోపు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసాం కామారెడ్డి నియోజకవర్గానికి 57 కోట్ల 36 లక్షల 20వేల ఐదువందల 17 రూపాయలు ఈరోజు రైతు రుణమాఫీ జరిగాయి కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గ్రామాల్లో దేశ చరిత్ర లో ఏక కాలంలో రుణాలు మాఫీ చేయడంతో గ్రామాల్లో పండగ వాతావరణం. రుణ విముక్తి కావడంతో సంతోషం లో పాలాభిషేకాలు చేస్తున్న రైతన్నలు.

## నివాళులు అర్పించిన సీపీఐ ఎంఎల్ నాయకులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 18 :** అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ అకాల మరణం చెందడంతో ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో రెంజల్ మండల కమిటీ తరఫున ఆయన చిత్రపటానికి పూలమాలవేసి,నివాళి అర్పించి,విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ( ఎం ఎల్ ) ప్రజాపంతా మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ.... అన్న గత%శీ%లో దున్నే వానికి భూమి కావాలని, పీడిత ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి , 45 సంవత్సరాలు పనిచేస్తున్న తరుణంలో అకాల మరణం పొందారున్నారు.అకాల మరణం పార్టీకి తీరని లోటని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న,, పార్వతి రాజేశ్వర్, మండల నాయకులు ఓడ్డెన్న, షేక్ నసీర్,గోపాల్, పోశెట్టి, సాయిలు, అమిద్, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 19 :** నిరుపేద ఆడపిల్లల కుటుంబాలలో వెలుగులు నింపేందుకై, వారి తల్లిదండ్రులకు ఆర్థిక అభివృద్ధి కోసం చెక్కులను అందజేయడం జరుగుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని సాతాపూర్ లో సామియా గార్డెన్లో శుక్రవారం మండలంలోని లబ్ధిదారులైనటువంటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆడబిడ్డలకు ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర నాయకులు తాహెర్బిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, నాయకులు సాయ రెడ్డి, జావిద్, ధనుంజయ్, రాములు, గంగా కృష్ణ, ఓడ్డెక్క మోహన్, లచ్చవార్ నితిన్, గైసోద్దిన్, నరసయ్య, మోహన్, రవి, పోచయ్య, శ్రీనివాస్, కార్తీక్, సాయిలు, కృష్ణ, కిరణ్, గంగాధర్, సాయినాథ్, ఇంద్ర రెడ్డి, కవిత, సవిత, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత




**బోధన్,జూలై 19 (ప్రజా జ్యోతి) :** మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అపెక్స్ వైటల్ లైన్స్ క్లబ్ సభ్యులు పావులూరి వేంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణం తట్టికోట్ కాలనిలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మొక్కల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.నాటిన మొక్కలను విద్యార్థులు దత్తత తీసుకొవాలని అన్నారు.పాఠశాలకు వచ్చిన వెంటనే దత్తత తీసుకున్న మొక్కలకు నీళ్ళు పోయాలని సూచించారు. మొక్కలను పెంచడం ద్వారా పర్యా వరణాన్నిపరి రక్షించే వీలుంటుందనారు. విద్యార్థులు ఇంటివద్ద ఖాళీ స్థలం లో కూడా మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థుల కు నోటుబుక్కులు పంపిణీ చేశారు.పిల్లల యొక్క పౌష్టిక ఆహార నిమిత్తము బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అపెక్స్ వైటల్ ప్రెసిడెంట్ లంక జెరూష సెక్రెటరీ అనిల్,రీజియన్ చైర్పర్సన్ పల్లెంపాటి శ్రీధర్ , జోన్ చైర్పర్సన్ లంకా రవి, డిసీ.పావులూరి వెంకటేశ్వరరావు,క్లబ్ సభ్యులు పి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు, కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**బోధన్,జూలై 19 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం సాలూర మండలం హున్సా గ్రామంలో రైతులు,కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రైతులు కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు, రైతులకు మిఠాయిలు తినిపించి బాణాసంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మందర్న రవి, మాజీ ఎంపీటీసీలు శంకర్ పటేల్,శివకుమార్,కాంగ్రెస్ నాయకులు హనుమాన్లు, నరేందర్,గడ్డం శీను,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### పోతంగల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

## ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయుట

**కోటగిరి, జూలై 19, ప్రజాజ్యోతి.** గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం శుక్రవారం ఆకస్మికంగా మండల ఆరోగ్యశాఖ అధికారి గోవర్ధన్ ఆకస్మికంగా పరిశీలన చేయడం జరిగింది. పోతంగల్ గ్రామం నందు ఉన్న 6 వ బ్లాక్ పరిసరాలలో దోమల యొక్క లార్వా చెడి పోయిన వస్తువులలో, కుండీలలో, టైర్స్ నందు గమనించి తొలగించటం జరిగింది, ఈ కార్యక్రమం తో



పాటు సిబ్బంది చేస్తున్న ఇంటి ఇంటి సందర్శన కార్యక్రమం ఐ డి సి ఎఫ్ కార్యక్రమం పరిశీలన చేయటం జరిగింది చిన్న పిల్లలను ఈ కళానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పిల్లలలో ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించాలని, చికిత్స వెంటనే తీసుకోవాలని తెలియ చేయటం జరిగింది, దోమల యొక్క లార్వా అక్కడ అక్కడ తొలగించటం జరిగింది ఈ కార్యక్రమం నందు స్థానిక ఆరోగ్య కార్యకర్త సంగీత, ఆశ అనిత పాల్గొన్నారు,ఈ బ్లాక్ నందు మొత్తం పరిసరాల పరిశుభ్రత పరిశీలన చేయటం జరిగింది, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇంటి ఇంటి సందర్శనలో తెలియ చేయటం జరిగింది, ప్రజలకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, చేతుల పరిశుభ్రత పాటించాలని, ఇంటి ఆవారాణలో నీరు నిలువకుండా చూసుకోవాలని తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## విద్య వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలి

– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

– మోర్తాడ్ సీహెచ్సీ, గాండ్లపేట్ పాఠశాల తనిఖీ





**నిజామాబాద్,జూలై 19 ప్రజా జ్యోతి (బ్యూరో) :** విద్య, వైద్య రంగాల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు.శుక్రవారం ఆయన మోర్తాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, గాండ్లపేట్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డ్, ఆక్సిజన్ ప్లాంట్, లేబర్ రూమ్, మెటర్నిటీ వార్డు, రోగులు, వారి సహాయకులకు భోజనం తయారు చేస్తున్న కిచెన్ రూమ్, వ్యాక్సినేషన్ గది తదితర వాటిని పరిశీలించారు.30 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు,ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వారికి స్థానికంగా చికిత్స అందిస్తున్నారా అని ఆరా తీశారు. సీ.హెచ్.సీలోనే కాన్పులు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా, సాధారణ కాన్పులను స్థానికంగా నిర్వహిస్తున్నామని, సిజీరియన్ చేయాల్సిన కేసులను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. పాముకాటుకు గురైన వారికి కూడా ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉందని, సరిపడా మందులను సిద్ధంగా ఉంచుకున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అవసరమైన మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని హితవు పలికారు. సీ.హెచ్.సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, నూతన భవనంలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నందున స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఆసుపత్రికి మార్చురీ మంజూరైనందున వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కాగా, గాండ్లపేట్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు పూర్తయినందున తక్షణమే ఎం.బీ రికార్డు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని, తద్వారా వర్క్ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు చేయవచ్చని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మోర్తాడ్ శివారులో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మోర్తాడ్ ఎంపిడిఓ ఆఫీసులో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి, దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శివశంకర్, మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు



**బోధన్,జూలై 19 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ ల పథకంలో భాగంగా రైతు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారని బోధన్ మండలం ఆమ్దా పూర్ మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి గంగాధర్ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రైతు బాంధవుడు బోధన్ ఎమ్మెల్యే పెద్దలు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు,రైతులు కలిసి క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రైతు బాంధవుడు బోధన్ ఎమ్మెల్యే పెద్దలు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు,రైతులు కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయలలో 1 లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేయడం పట్ల రైతులు ఆనందంతో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలి

* 26 వేల కనీస వేతనం ఇవ్వాలి
* రిటైర్మెంట్ ఉద్యోగులకు జీతంలో సగం జీతాన్ని పెన్షన్ గా అందించాలి
* సీఐటీయూ జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,కడారి నాగరాజు.




**నర్సాపూర్ జులై 19 (ప్రజాజ్యోతి)** ఛలో హైదరాబాద్ అంటూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు వారి సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నర్సాపూర్ నుండి హైదరాబాద్ కు బయలుదేరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేశారు. జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో ఆర్థికమంత్రి హరీష్ రావు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి చర్చలు జరిపారు. ఆసరా పెన్షన్ 65 సంవత్సరాల లోపు ఎవరైనా అంగన్వాడీ టీచర్లకు వర్తింపచేస్తామని,తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సిలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించింది. ఐదు శాతం ఐఆర్ అంగన్వాడి టీచర్ సిలబస్ కు వర్తింప చేస్తామని,మినీ అంగన్వాడీ సెంటర్లోను మెయిన్ సెంటర్ లుగా చేస్తూ జీవో ఇస్తామన్నారు.సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా రెండు లక్షలు ఇస్తామని స్పష్టమైన హామీని ఇచ్చారు. మంత్రులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఐసిడీఎస్ మంత్రి మరియు అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందించిన ఫలితం లేకపోయింది.మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు తయారు చేసింది తప్ప మిగతా హామీలు అమలు చేయలేదు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కలిగించే జీవో 10ని తెచ్చి అతి తక్కువ డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను రిటైర్మెంట్ చేయాలని నిర్ణయించిందన్నారు. 65 సంవత్సరాల వారిని జూలై 1 నుంచి విధులనుండి తొలగించింది. హెల్పర్లకు ఎస్ఎస్సి నుండి ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న హెల్పర్ల బ్రతుకుల పై ప్రభుత్వం మట్టి కొడుతుందన్నారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్లను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు,బయోమెట్రిక్ విధానం చేస్తామని ప్రభుత్వం చెప్తుందన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్లకు అనేక హామీలు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా, వ్యతిరేక విధానాలు వేగవంతంగా అమలు చేస్తుంది. దీంతో అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, జనబాయి, నాగరాణి, లత, శశికళ, స్వరూప, శ్యామల, యాదమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తకియ హజరత్ సయ్యద్ బూర్హాన్ అలీ షాహ్ ఆవరణలో ఘనంగా మొహరం



**జహీరాబాద్, జులై 20(ప్రజా జ్యోతి న్యూస్):** పురపాలక సంఘం పరిధిలో తకియ ఆవరణలో మొహరం నెల 5వ తేదీ నుండి ఘనంగా జాతర కొనసాగుతుంది. ఇందులో భాగంగా ముఖ్యంగా మొహర్రం నెల పదో 11వ తేదీ రోజున జహీరాబాద్ పట్టణంలో గడి నుండి హజ్రత్ హుస్సేని భాష, హజ్రత్ జుల్ఫేహార్ అలి పీర్లను ఊరేగిస్తూ హజ్రత్ సయ్యద్ బుర్హాన్ అలీషా ఆవరణలో మగ్గియడం జరుగుతది అనంతరం మొహరం 11వ తేదీ రోజున హజరత్ సయ్యద్ బూర్హాన్ అలీషా దర్గా ఆవరణలో పెద్ద ఎత్తున జాతర కొనసాగుతాది అదేవిధంగా కులమతాలకు అతీతంగా భక్తు లందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ గత సంవత్సరాల నుండి సాంప్రదాయాల ప్రకారంగా కొనసాగిస్తున్న దర్గా సజ్జద నషీన్, ముతవల్లి వో సజ్జధ నషీన్ సయ్యద్ ఇక్బాల్ షా బ్రదర్ ముతవల్లి సయ్యద్ జమీర్ షా ఆధ్వర్యంలో జాతర కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్ షాహ్, సయ్యద్ షఫీ ష , సయ్యద్ సాదిక్ అలీషా, సయ్యద్ ఫర్దిన్ షా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి



**జహీరాబాద్, జులై 19(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో కోహీర్ మండలంలోని పిచేర్యాగడి గ్రామం, మరియు తాండకు చెందిన లబ్ధిదారులుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగా రెడ్డి, ఎస్టీ కోహీర్ మండల అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, పిచేర్యాగడి మాజీ సర్పంచ్, పార్టీ అధ్యక్షులు విరారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వాగుల చంద్రశేఖర్, చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆడపిల్ల పెళ్లికీ మాకు చేయూతగా ఇస్తునందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక ఎంపీ సురేష్ షెట్కార్, జహీరాబాద్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి డాక్టర్ ఎ. చంద్రశేఖర్, లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్...

*మట్టి టిప్పర్ లారీలను సీజ్ చేసిన మౌనం ప్రదర్శిస్తున్న రెవెన్యూ అధికారులు



**మనోహరాబాద్, జూలై 19 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కూచారం గ్రామ శివారులో మూడు రోజుల క్రితం అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు. అర్ధరాత్రి పూట రెవెన్యూ అధికారులు దాడి చేసి టిప్పర్ లారీని సీజ్ చేశారు. పోలీస్ స్టేషన్కు సేఫ్ కస్టడీ కోసం తరలించినట్లు సమాచారం. టిప్పర్ లారీని సీజ్ చేసి మూడు రోజులు గడుస్తున్న ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం. మట్టి దందా వెనక మౌనం ఎందుకు అని అంశాలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. బుధవారం కొండాపూర్ గ్రామ శివారులో అక్రమంగా మట్టిని పరిశ్రమలకు తరలిస్తున్న టిప్పర్ లారీని సీజ్ చేయగా టిప్పర్ లారీ రిపేర్ గా ఉన్నదని. మట్టిని తరలిస్తున్న వద్దనే ఉంచిన లారీ వద్ద వి ఆర్ ఏ లను కాపలాగా ఉంటున్నారని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## రాయిలాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 19** రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్ కే) టీం ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్వో నర్సాపూర్ డివిజన్ వారిచే మెడికల్ ఆఫీసర్ కృష్ణకుమార్ బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పెరిగే వయసులో రక్తహీనత, విటమిన్ల లోపం, థైరాయిడ్ సమస్య, చర్మవ్యాధుల, చెవిలో చీము కారటం కంటి చూపు సమస్యలను గుర్తించారు. సమస్యల గుర్తించిన తీవ్రతను బట్టి చికిత్స కోసం విద్యార్థులను దగ్గరలో ఉన్న పీహెచ్సీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నర్సాపూర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెదక్ కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, ఉపాధ్యాయులు సరిత, జగదీశ్వర్, కవిత,లక్ష్మి, అనిల్ ప్రసాద్ రెడ్డి, కృష్ణవేణి,కృష్ణమూర్తి,దీపిక,లక్ష్మీనారాయణ, పిఈటి కృష్ణగౌడ్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ మహాధర్నాలో జహీరాబాద్ అంగన్వాడీలు



* కమీషనర్ నిర్దిష్ట హామీలతో ధర్నా విరమణ
* ప్రాజెక్టులో పెండింగ్ లో ఉన్న మే నెల జీతం కోసం వినతి

**జహీరాబాద్, జులై 19(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేకించి రిటైర్మెంట్ బెనిఫిట్ కనీస వేతనాలు అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర అనేక రకాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చలో హైదరాబాద్ ఐసి డిఎస్ కమీషనరేట్ మహా ధర్నాలో జహీరాబాద్ నుండి వందలాదిగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ తరలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ పట్ల ప్రభుత్వం వైఖరి సరైంది కాదని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమీషనర్ ధర్నా వద్దకు వచ్చి మాట్లాడారు, తదనంతరం ఆఫీస్ లో చర్చలు జరిపి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నిర్ణయాలు చేయాల్సినవి ప్రభుత్వంతో చర్చించి పరిష్కారం చేస్తామని నిర్దిష్టంగా హామీలు ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. చర్చలు జరిగిన సందర్భగా జహీరాబాద్ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న మే నెల జీతాలు ఇవ్వాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమములో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత కోశాధికారి మంగ, రాష్ట్ర నాయకులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ జిల్లా కమిటీ సభ్యుడు వంశీకృష్ణ అంగన్వాడి యూనియన్ జహీరాబాద్ ప్రాజెక్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శోభ నాగమణి నాయకులు విజయలక్ష్మి గౌరమ్మ జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి



*సూపర్ వైజర్ లక్ష్మి నర్సమ్మ

**కొల్చారం ప్రజాజ్యోతి : జూలై 19,** అభ్యాసన ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను పెంపొందించేందుకు అంగన్వాడీలు కృషి చేయాలని సూపర్ వైజర్ లక్ష్మి నర్సమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారం అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మరియు తలిదండ్రుల సమావేశం నిర్వహించి నట్టు . సూపర్ వైజర్ లక్ష్మి నర్సమ్మ పేర్కొన్నారు.అలాగే ప ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను ,0-3ఏళ్ల పిల్లలను పాఠశాలలో చేర్పించవద్దని మూడు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో పాటు విద్యా బోధనలను బోధిస్తున్నామని వారి శరీర దారుఢ్యానికి పౌష్టికాహార రూపంలో గుడ్డు, బాలామృతం పోషక విలువలు కలిగినటువంటి భోజనాన్ని అందజేస్తున్నామని అన్నారు. ప్రాథమిక అభ్యాసన ప్రాముఖ్యతను అంగన్వాడీ సర్వీసెస్ గురించి సూపర్ వైజర్ చర్చించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, నీరజ, మేఘమాల, స్వరూప.ఆయాలు స్వప్న, ప్రేమిలలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత అందరి బాధ్యత



**జగదేవపూర్, జులై19(ప్రజాజ్యోతి):** సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా జగదేవపూర్ గ్రామ పంచాయతి పరిధి లోఎస్సి కాలనీ మరియు నభినగర్ లో ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డ్రైడే పాటించాలని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై, దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించనైనది. కార్యక్రమంలో మాట్లాడితూ మనము ప్రతిరోజు అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని మరియు మనం ఏ వస్తువును అయిన ముట్టుకొని వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటి ని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో. ఇంటి పరిసరాలను కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి గుంటలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని దోమల వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫైలేరియా మలేరియా అనేక రకమైన సీజనల్ వ్యాధులు ప్రాణహాని సంభవించునని తగిన జాగ్రత్తలు తీసుకొని దోమలను తరిమి కొట్టడానికి ఓడ మాస్ గుడ్ నైట్ దోమతెరలు వాడుకోవాలని ఇంటి సమీపంలో కొబ్బరిచిప్పలు, టైర్లు, ఎయిర్ కూలర్స్ లోని, నీళ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, జ్వరము దద్దుర్లు. వాంతులు. విరేచనాలు. డీ హైడ్రేషన్ కాళ్లు చేతులు లాగడం మగతగా చెమటలు పట్టడం లాంటివి వస్తే వెంటనే గుర్తించి డాక్టర్లను సంప్రదించాలని సూచించారు . అలాగె టి బి పేషెంట్ లను వారి అరోగ్య పరిస్తితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి ,ఆశ వర్కర్లు స్వరూప ,నిర్మల , కవిత తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చేర్యాల సీఐ శ్రీను




**చేర్యాల ప్రజాజ్యోతి:** రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. చేర్యాల సీఐ ఎల్. శ్రీను కిష్టంపేట గ్రామానికి చెందిన బొంగు తిరుపతి రెడ్డి (46) చేర్యాల పట్టణం మార్కెట్ వద్ద మూర్ఛతో కింద పడిపోగా అదే సమయంలో సిద్దిపేట నుండి చేర్యాల వెళుతున్న చేర్యాల సీఐ ఎల్. శ్రీను, వెంటనే వాహనాన్ని ఆపి పోలీసు వాహనంలో అట్టి వ్యక్తిని తీసుకొని వెళ్లి చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కు చూపించి వారి బంధువులకు సమాచారం అందించగా వారు వచ్చిన తర్వాత వారికి అప్పగించి మానవత్వాన్ని చాటారు చేర్యాల సీఐ శ్రీను

## సిఎం రేవంత్‌రెడ్డి మంత్రుల చిత్రపటలకు పాలాభిషేకం



**చిన్నకోడూర్ , జూలై19 (ప్రజాజ్యోతి):** గత సాధారణ ఎన్నికల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నట్టుగానే రైతులకు రుణ మాఫీ చేస్తు, కాంగ్రెస్ పార్టీ మాట నిలుపుకుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి .జిల్లా మంత్రులకు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీసీ సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయమన్నారు. రైతుల అభివృద్ధి కోసం రుణ మాఫీ తో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పిసిసి ప్రెసిడెంట్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నారని అదేవిధంగా మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు .హరీష్ రావు రాజీనామా చేస్తే సిద్దిపేటలో ఓటమి ఖాయమన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె బాల్ రెడ్డి ,పోచయ్య , ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కనకరాజు, ప్రధాన కార్యదర్శి వెంకట్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు, ఎన్ .ఎస్ .యు .ఐ ఉపాధ్యక్షులు మహేష్, నాయకులు ఎండి బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ

* అందించిన బ్యాంక్ మేనేజర్ సైదుల్ ఫీల్డ్ అసిస్టెంట్ నిఖిలేష్

**జహీరాబాద్, జులై 19(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండల పరిధిలోని ఝరాసంగం మండల కేంద్రంలో ఉన్న కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ అందించిన బ్యాంక్ మేనేజర్ సైదుల్ ఫీల్డ్ అసిస్టెంట్ నిఖిలేష్ లక్ష లోపు రుణ మాఫీ లబ్ధిదారులకు డబ్బులు అందిస్తున్న కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బొప్పనపల్లి గ్రామానికి చెందిన గొల్ల సిద్ధప్ప విత్ డ్రా రూపంగా గంగారం దామీయా ఇద్దరికీ చెరి 40 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.




## యూరియాను అందుబాటులో ఉంచాలి



**జగదేవపూర్, జులై19(ప్రజాజ్యోతి):** జగదేవపూర్ మండలంలో ప్రతి గ్రామంలో ఆగ్రోస్ రైతుసేవ కేంద్రాలు లేదా గోదాములు ఏర్పాటు చేసి రైతులకు పంటపొలాలకు ఎరువులు మందులు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందించాలని బిఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నవీన్ అన్నారు. శుక్రవారం ఏఓ వసంతరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు దుకాణాలలో ప్రభుత్వంచే గుర్తింపు పొందని మరియు ఇతర రాష్ట్రాలలో నుండి దిగుమతి చేసే నకిలీ మందులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఆగ్రోస్ రైతుసేవ కేంద్రంలో దళారులకు కాకుండా రైతులకు మాత్రమే ఎరువులు యూరియా మందులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుంది

* బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు




**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు. సిద్దిపేట జిల్లా కేంద్రం లోని వయోలో గార్డెన్ లో శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బిజెపి సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి విజన్, విధేయత లేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. బిఆర్ఎస్ నాయకులు మెడిసిన్ లాంటివారన్నారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన బిజెపి పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యాసాగర్ రావు , సురేందర్ రెడ్డి, అంబటి బాలేష్ గౌడ్, నలిగామ శ్రీనివాస్ , తోకల ఉమారాణి, బొమ్మగోని పద్మ లింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# నేవీ రాడార్ స్టేషన్

పరిగి నియోజకవర్గంలో మరో మైలురాయిగా ఆవిష్కృతం

- తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకున్న భారత నావికా దళం
- దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు తొలిగిన అడ్డంకులు.
- రాడార్ ఏర్పాటుకు స్థానికులలో వ్యతిరేకత

పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి): భారత నావికాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నేవీ రాడార్ స్టేషన్‌ను (రూ.2500 కోట్లతో) వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలంలో దామగుండం అటవీ ప్రాంతంలో నెలకొల్పేందుకు



ఈ నెల 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

భారత నావికా దళం తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకుంది. దేశంలోనే రెండో వీఎల్‌ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్ ను వికారాబాద్ జిల్లాలో నెలకొల్పనుంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ ను ఉపయోగిస్తుంది. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగుండం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్ ఏర్పాటు చేయనుంది. దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొట్ట మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతుంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ లన్నీ వచ్చినప్పటికీ గత ప్రభుత్వంలో భూముల కేటాయింపు ముందుకు సాగలేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. 2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నేవీ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అటవీ భూమి అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కాంపా నిధులు, భూసంరక్షణ చర్యలకు చేపట్టే పనులకు రూ.18.56 కోట్లను నేవీ చెల్లించింది. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ దామగూడెం ఫారెస్ట్ ప్రొటెక్షన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. ప్రతిపాదించిన





అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉంది. దీనికి ఇబ్బంది తలెత్తకుండా చూడటం, ఇతరులను అనుమతించేందుకు నేవీ అంగీకరించింది. ఇక్కడ నేవీ స్టేషన్ తో పాటు ఏర్పడే టౌన్‌షిప్‌లో స్కూళ్లు, హాస్పిటళ్లు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్ లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులుంటారు. దాదాపు 2500 నుంచి 3000 మంది ఈ టౌన్‌షిప్‌లో నివసిస్తారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపడుతారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కి.మీ రోడ్డు నిర్మిస్తారు. 2027లో ఈ కొత్త వీఎల్ఎఫ్ సెంటర్ పూర్తవనుంది.

దామగుండంలో నేవి రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి స్థానికులతో పాటు జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెలుఎత్తుతున్నాయి. దామగుండం అటవీకి రాడార్ వలన నష్టము వాటిల్లే ప్రమాదం వుందని, ఈ అటవీ ప్రాంతం ఔషధ మొక్కలకు స్థావరంగా వుందని నల్లమాల అడవులలో లభించిన మొక్కలు ఈ అటవీ ప్రాంతంలో లభ్యం అవుతాయని రాడార్ స్టేషన్ వలన అవి అంతరించి పోయే పరిస్థితి వుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా ఇక్కడ వెలిసిన అతి ప్రాచీన రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు కూడ ఇబ్బంది ఎదురు కావచ్చని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అటవీ ప్రాంతం వున్న వన్యప్రాణులకు హాని కలుగుతుందని వాపోతున్నారు.

## నేవీ రాడార్ స్టేషన్ శంఖుస్థాపన కు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి): భారత నావికాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నేవీ రాడార్ స్టేషన్‌ను (రూ.2500 కోట్లతో) వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలంలో దామగుండం అటవీ ప్రాంతంలో నెలకొల్పేందుకు ఈ నెల 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి నిర్ణయించారు. ఈ



మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి అలాగే అధికారులతో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన ఏర్పాట్లను, హెలిప్యాడ్, సభా స్థలాన్ని పరిశీలించారు.

## రాపోలు గ్రామంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ కి తొలిమెట్టును ప్రారంభించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన రైతన్నలతో కలిసి సంబరాలు నిర్వహించాలని





సూచించడంతో శుక్రవారం ఉదయం పరిగి మండలం రాపోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అందరు కలిసి గ్రామ రైతులతో బ్యాండ్ మేళం తో ఊరు మొత్తం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అలాగే రైతులకు మిఠాయి తినిపిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసి నడ్డి విరిచిందని, పేరుకు మాత్రం రైతుబంధు వేస్తూ మోసం చేశారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మూడు గ్యారెంటీలు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వర్తింప చేయడానికి పెంచడం ఉచిత కరెంటు అమలు చేశారు అని అన్నారు. నిరుద్యోగులకు డీఎస్సీ ప్రకటించిన ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎక్కడ మడమ తిప్పకుండా గత ప్రభుత్వం కేసీఆర్ లక్షల కోట్లు అప్పులు చేసి ఇచ్చినప్పటికీ వాటిని బరిస్తూ ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా రైతన్నల కళ్ళల్లో సంతోషం చూడడానికి రైతుల జీవితాన్ని మార్చడానికి రెండు లక్షల రుణమాఫీ చేయడానికి ముందడుగు వేశారు అని అన్నారు. ఇంకా ఇంతటితో కాకుండా ఇంకా ముందు ముందు చాలా హామీలు నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాపోలు అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నరసింహారెడ్డి, మండల కోశాధికారి ఈశ్వర చారి, యువ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింగ్ విద్యార్థినుల స్నాతకోత్సవం

డిగ్రీ విద్యార్థులకు గూగుల్ మెంటార్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభం

హైదరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి) : నగరానికి చెందిన మహిళా దక్షతా సమితి,




బన్సీలాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినుల మూడో బ్యాచ్ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేట్లు తమ డిగ్రీ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గౌరవ అతిథులుగా రమేష్ ఎస్ దమానీ, ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ రమేష్ దమానీ, జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్ విలాస్ సాబూ, ఎండీఎస్ విద్యాసంస్థల ట్రస్టీలు సజ్జన్ కుమార్ గోయెంకా, ప్రకాశ్ గోయెంకా, అమెరికాలోని గూగుల్ డైరెక్టర్ షాలిన్ మాత్రి, మహిళా దక్షతా సమితి కార్యదర్శి అరుణా మలానీ, ఎండీఎస్ విద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ సుశీలా పాటిల్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థుల కోసం 'గూగుల్ మెంటార్ షిప్' ప్రోగ్రాంను ప్రారంభించడం హర్షణీయం అన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

కూకట్ పల్లి, జులై 19 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబ దేవాలయం లో జరిగే గురుపౌర్ణమి ఉత్సవాలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని ముఖ్యఅతిథిగా రావలసిందిగా కోరుతూ శుక్రవారం వారి నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడ గురుపూర్ణిమ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మీరు తప్పకుండా రావాలని ఈటెల రాజేందర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పప్పు పటేల్ (వెంకట్ కాంత్) బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసారంలో నిరాడంబరంగా ఉపాధ్యాయుల వీడ్కోలు ఆత్మీయ సమావేశం

జులై 19 (ప్రజా జ్యోతి ) మొమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన గురువులకు విద్యార్థులు ఘన సన్మానం చేసి సత్కరించడం జరిగింది. అలాగే నూతనంగా బదిలీపై







పాఠశాలకు వచ్చిన టీచర్ లకు ఆహ్వానం పలికారు. బదిలీపై వెళ్లిన పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీ జి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ కేసారం గ్రామంలో విద్యార్థులకు విద్యనందించే భాగ్యం కలిగినందుకు నేను ఎంతో ఆనంద పడుతున్నాను అని అన్నారు .అలాగే ఇటువంటి పాఠశాలను మునుపెన్నడు చూడలేదని ఈ గ్రామంలోని ప్రజలు విద్యార్థులు అందరూ కూడా మాకు తగిన సహాయం సహకారం అందించారని దానికి మేము అందరం కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయురాలు శమంత టీచర్ మరియు లక్ష్మి టీచర్లు మాట్లాడుతూ పిల్లల పట్ల ఎంతో మమకారం పెంచుకున్నామని పిల్లల తో పాటు వారు గడిపిన క్షణాలను గుర్తుచేసుకొని మధురానుభూతులను పంచుకున్నారు. పిల్లల పట్ల చాలా నిబద్ధతతో కూడిన విద్యను అందించడం పట్ల గ్రామ పెద్దలు టీచర్లను అభినందించారు. భవిష్యత్తులో ఎక్కడికెళ్లినా మంచి పేరు తెచ్చుకొని పిల్లలకు మంచి విద్యను అందించాలని ఈ కార్యక్రమంలో తెలపడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేఘమాల టీచర్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును తమ చేతుల్లోకి తీసుకుంటామని మీ పిల్లలను తమకు అప్పగించండి మేము వారిని భారత భావి పౌరులుగా తీర్చిదిద్దుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పరమేశ్వర్ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ పిల్లల బాధ్యత తమదే అని తల్లిదండ్రులు నిశ్చింతగా ఉండాలని హామీ ఇచ్చారు.అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల శ్రేయోభిలాషి మహేందర్ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా ఈ పాఠశాలకు వారి ఉత్తమ సేవలు అందించినందుకు గాను భావోద్వేగా భరితుడయ్యాడు. అలాగే వారు అందించిన సేవలను కొనియాడారు

భవిష్యత్తులో ఏ పాఠశాలలోకి వెళ్లిన అక్కడి స్థానిక ప్రజలతోనూ మరియు విద్యార్థులతోనూ మంచి స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని భవిష్యత్తులో ఇంకా మంచి పేరు తెచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుజ్జరి అనంతయ్య నర్సింలు చంద్రయ్య మహిపాల్ మల్లేశం జయ నందం అబ్బాస్ కృష్ణ శ్రావణ్ కుమార్ అంబయ్య పిల్లల తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయురాలు మేఘమాల పరమేశ్వర్ రాఘవేందర్ గౌడ్, సమంత లక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శాంతియుత ధర్నా కు మద్దతుగా నిలుస్తాం...

కూకట్ పల్లి, జులై 19 (ప్రజా జ్యోతి) : వివిన్ డ్రగ్స్ పరిశ్రమలో పనిచేస్తున్న 300 మంది కార్మికులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు.

జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడ "వివిన్ డ్రగ్స్" పరిశ్రమలో పనిచేసినా 300 మంది కార్మికులకీ గత 8 నెలలుగా వేతనాలు పరిశ్రమ యాజమాన్యం చెల్లించట్లేదు. అకస్మాత్తుగా మమ్మల్ని విధుల నుండి తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడ్డాం అని కార్మికులు విలవిలలాడుతున్నారు. పెండింగులో ఉన్న వేతనాలు చెల్లిచాలంటూ పరిశ్రమ ప్లాంట్ పైకిక్కి, యాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కార్మికులు నిరసన తెలుపుతున్నారు. వేతనాలు ఇవ్వని యెడల ఇక్కడినుండే ఆత్మహత్య చేసుకోవడం తప్ప మాకు వేరే దారి లేదని కార్మికులుఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ నష్టాల్లో ఉంది, వేతనాలు చెల్లిచలేని పరిస్థితిలో ఉన్నామని పరిశ్రమ యాజమాన్యం చెబుతున్నారు. శుక్రవారం కార్మికుల శాంతియుత ధర్నాకు బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి కోసం బంధువుతో కలసి కన్న కొడుకు దాడి

రక్షణ కల్పించాలని డీజీపీకి బాధితుడు కళ్లెం నర్సింహా రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి) : ఆస్తి కోసం కన్న కొడుకే ఓ వృద్ధ తండ్రిపై దాడి చేయించాడు. తన కొడుకు కోడలు, వారి బంధువుల నుండి ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని బాధిత తండ్రి కళ్లెం నర్సింహా రెడ్డి తెలంగాణ రాష్ట్ర డిజిపిని కలిసి వేడుకున్నాడు. దోమలగూడకి చెందిన కళ్లెం నర్సింహా కొడుకు చంద్ర శేఖర్ రెడ్డి, కోడలు పద్మలతలు ఆస్తి కోసం పద్మలత తన బావ అయిన కొంపల్లికి చెందిన ఎస్.వి.ఆర్ గార్డెన్స్



యజమాని సాదా నర్సింహారెడ్డితో తనపై దాడి చేయించాడని బాధితు తండ్రి పిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ లో అయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రోద్భలంతో, అండతో ఆదివారం సాదా నర్సింహా రెడ్డి కుటుంబ గెట్ టూ గెదర్ ఉందని తనను పిలిపించి.. మల్లారెడ్డితో పాటు మరో పది మంది పెద్దల సమక్షంలో తనపై తీవ్ర పదజాలంతో దుర్భాదలడుతూ తలపై దాడి చేసి చితక బాదాడని తెలిపాడు. దీంతో తాను రెండు రోజులు అపోలో హాస్పిటల్లో చికిత్స పొందానని చెప్పారు. తన కొడుకు కోడలు ఆస్తి కోసం తాను ఇస్తానని చెప్పినా కూడా వినకుండా ఆకారణంగా దాడి చేసి బెదిరించాడని చెప్పారు. తనకు తన కొడుకు, కోడలు, సాదా నర్సింహారెడ్డిల నుండి ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించేలా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు.

## పిప్పడ్ పల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

సంగారెడ్డి జూలై 19 (ప్రజా జ్యోతి) రాయికోడ్ మండల పరిధిలోని పిప్పడ్ పల్లి గ్రామంలో ' ఫ్రైడే డ్రైడే ' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి జగదీశ్ మరియు ఎంపీడీవో షరీఫ్ స్థానికులకు పలు సూచనలు సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు మురికి నీరు లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. మురికి నీరు నిల్వ ఉంటే దోమలు



పెరుగుతాయని, దోమలు కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలు వస్తాయని అన్నారు. చెత్త చెదారాలు రోడ్డుపైన వేయకుండా ఊరికి దూరంగా తీసుకెళ్లి వేయాలని, వర్షాల వల్ల డ్రైనేజీలో చేరుతున్న నీరు ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బంది తొలగించాలన్నారు. కాలనీలలో దోమల నివారించడానికి శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వన మహోత్సవం లో భాగంగా స్థానికులకు మొక్కలు పంపిణీ, పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపీడీవో షరీఫ్, ఏపీవో రమేష్, టిఏ మురళి, కార్యదర్శి గోపి తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు అండగా సిఎం సహాయనిది

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయంలో 55 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చేవెళ్ల జులై 19(ప్రజా జ్యోతి): ఆపత్కాలంలో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన 55 మంది





లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహా నిధి భరోసాగా నిలుస్తుంది అన్నారు.నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు 17 లక్షల 99 వేలు సిఎం సహాయ నిది ద్వారా అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా చెక్కుల వివరాలు వారు ఇలా వెల్లడించారు. చేవెళ్ళ మండలంకు 5 లక్షల 24వేలు, మొయినాబాద్ మండలంకు 3లక్షల 14వేల 500 వందలు, శంకర్ పల్లి మండలంకు 4లక్షల 85వేల 500 వందలు, నవాబ్ పేట్ మండలంకు 1లక్ష 93 వేల చెక్కులు పంపిణి చేయగా షాబాద్ మండలంకు 2లక్షల 82వేల చెక్కులు హర్హులైన లబ్ధిదారులకు అందజేశామన్నారు. అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికీ సిఎం సహాయ నిది ఆర్థికంగా సహాయపడుతుందన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, గిరిధర్ రెడ్డి, జనార్ధన్, దశరథ్, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించండి

- మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ,విజయలక్ష్మి
- చేవెళ్లలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్లు

చేవెళ్ల జూలై 19(ప్రజా జ్యోతి): ఆశ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. పారితోషికం లేని పనులను ఆశలతో చేయించొద్దు అన్నారు. ఆశలకు ఏఎన్ఎం, జిఎన్ఎం గా పదోన్నతి కల్పించాలన్నారు. ఆశలకు ఆరు నెలలు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు 15 రోజులపాటు ఆశ కార్యకర్తలు సమ్మె చేస్తే కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య వచ్చే బడ్జెట్ సమావేశాలలో ఆశ కార్యకర్తల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ధనలక్ష్మి, సుగుణ, హేమలత, గీత, లావణ్య, బాల మణి పద్మ, నిర్మల, పావని తదితరులు పాల్గొన్నారు.



## చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి: రాష్ట్ర ప్రభుత్వం అందజేసే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం స్థానిక వైసిఓఏ క్లబ్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు లబ్ది చేకూరే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తూ అందరి మన్ననలు






పొందతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పి ఎన్. చంద్రభాను, తహసీల్దార్ కోట రవికుమార్, సీఐ బత్తుల సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మళ్ళీ రుణాలు ఇవ్వండి

### రూ.31వేల కోట్ల మేర రుణ మాఫీ.. దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఓ రికార్డు
### రైతులను ఇబ్బంది పెట్టొద్దు.. బ్యాంకుల వద్ద ఉత్సవాలు: ఎస్ఎల్‌బీసీ భేటీలో భట్టి
### ప్రతి పైసా తిరిగి రైతులకివ్వాలి.. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి: తుమ్మల

ఖమ్మం ప్రతినిధి, జూలై 18 ప్రజా జ్యోతి: రైతు రుణ మాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని... భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడ కూడా అశ్రద్ధ చూపొద్దని, లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు. రుణ మాఫీ



మొదటి విడత నిధులు విడుదల నేపథ్యంలో గురువారం ఉదయం ప్రజాభవన్‌లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రుణమాఫీ పథకానికే వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అప్పులకు జమ చేసుకోవద్దని ఆదేశించారు. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. పీఏసీఎసలకు సంబంధించి డీసీసీబీలకు విడుదల చేసిన నిధులు ఒకటి, రెండు రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆదేశించారు. రుణమాఫీ పథకాన్ని ప్రకటించినపుడు ఎవరూ నమ్మలేదని, బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని సందర్భమని అన్నారు.

మొదటి విడతలో రూ.లక్షలోపు బకాయి ఉన్న 11.50 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు, ఆగస్టు నెలలో రూ.2లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని ప్రకటించారు. మూడు విడతల్లో కలిపి 40 లక్షల మంది ఖాతాల్లో రూ.31 వేల కోట్లను జమ చేయనున్నట్లు చెప్పారు. ఇంత పెద్దమొత్తంలో ఒకే సారి రుణాలు రికవరీ కావడం దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఓ రికార్డు అని పేర్కొన్నారు. రెండు లక్షల కంటే ఎక్కువ బకాయిలు ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడాలని, ప్రభుత్వం జమ చేసిన మొత్తాన్ని మినహాయించుకుని... మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకుల వద్ద అధికారులు ఉత్సవాలు జరపాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని భట్టి పిలుపు నిచ్చారు.

**ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాల్సిందే: మంత్రి తుమ్మల**

ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బ్యాంకర్లను హెచ్చరించారు. బ్యాంకులకు వచ్చే వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులకు పూర్తి సమాచారం ఇవ్వాలని, రైతులకు సహకారం అందించాలని సూచించారు. రుణమాఫీ విజయవంతం కావడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నెల రోజుల పాటు రుణాల రెన్యువల్, నగదు చెల్లింపులకు బ్యాంకుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రుణ మాఫీ నిధులను రైతులకు తప్పకుండా అందేలా చూడాల్సిన బాధ్యతను బ్యాంకర్లు తీసుకోవాలని సూచించారు.

## రైతు రుణమాఫీ సంబరాలు

ఖమ్మం టౌన్, జూలై 18 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెంలో జరిగిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులు జావేద్ గారు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం నగర కార్పొరేటర్ మలిదు జగన్, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ఇల్లందు, జులై 19, ప్రజాజ్యోతి: భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. శుక్రవారం పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వర్షాలు విపరీతంగా పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల వల్ల పాత ఇల్లులు, మట్టి గోడలు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాలు విపరీతంగా పడటంతో వాగులు, వంకలు, చెరువులు నిండడం జరుగుతుందని, దింతో ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు పొంగే వాగులు దాటవద్దని, పశువుల కాపరులు, రైతులు, వ్యాపారస్తులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. వరదలు పారుతున్నప్పుడు చెప్ట, మోరీలు ఎవరు దాటవద్దని, టూవీలర్ తో సాహసాలు చేయవద్దన్నారు. పిడుగులు పడే క్రమంలో ఎవరు చెట్ల క్రింద ఉండవద్దని, వర్షం పడే సమయంలో కరెంటు స్తంభాలు





తాకవద్దని సూచించారు. ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్లే మార్గంలో నామాలపాడు టు బయ్యారం మధ్యలో బయ్యారం చెరువు ద్వారా అలుగు పడితే చెప్ట (కల్వర్టు) మీద వరద ప్రవహిస్తూ ఉంటుందన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ముందస్తుగా అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా అవసరమైతే ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్ళు వాహనాలను ట్రాఫిక్ మళ్ళించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, యంపిడిఓ ధన్ సింగ్, సీఐ బత్తుల సత్యనారాయణ, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిపల్లెకు పక్కా రహదారులనిర్మాణానికి కృషి

### ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం
### కనీస మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత
### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం,జూలై 19, ప్రజాజ్యోతి: మారుమూల గ్రామాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించి, గ్రామీణులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నానని, కొద్దీ రోజుల్లోనే రహదారుల సమస్య లేని గ్రామాలు ఆవిష్కృతం అవుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని





సాంబశివరావు అన్నారు. లక్షిదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల గ్రామ శివారులో రూ.3.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణం, లోతువాగు-మాదిగపోలు గ్రామాల మధ్య రూ.12.00లక్షల వ్యయంతో నిర్మించనున్న చప్టా నిర్మాణానికి, రూ.25.00లక్షల వ్యంతో నిర్మించనున్న పెద్దతండా-మన్యతాండా కాజ్ వే నిర్మాణానికి అదేవిధంగా హేమచంద్రాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.13.50లక్షల వ్యయంతో నిర్మించనున్న సైన్సు ల్యాబ్ భవనానికి శుక్రవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా కూనంనేని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇప్పటికే ఎన్ఆర్ఈజీఎస్, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ పథకాలు, వివిధ గ్రాంట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంగంతా జరుతున్నాయని, త్వరలోనే గెలుపు ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్రాభిరుద్దికి కట్టుబడి పనిచేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పిఏసియస్ డైరెక్టర్, సీపీఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎమ్.వసంత, జగన్మోహన్ రావు, ధర్మరాజు, బోయిన విజయకుమార్, గోవిందు, కుంజా రాంబాబు, ఏఈ మోహన్, డీఈ రామకృష్ణ, ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపిడివో చలపతిరావు, తహసీల్దార్ కే ఆర్ కే ప్రసాద్, ఎమ్ఈవో జుంకిలాల్, ఏఈ రఘురాం, హెచ్ఎం శ్రీనివాసరావు, స్థానిక నాయకులు దీటి లక్ష్మీపతి, ఉపేందర్, అర్జున్ రావు, గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన కళాకృతుల స్టాల్ ని సందర్శించిన ఐటిడిఎ పిఓ

భద్రాచలం, జూలై 19, ప్రజాజ్యోతి: ఆదివాసి గిరిజన మహిళలు వారి సంస్కృతి సాంప్రదాయాలు



అంతరించిపోకుండా వివిధ కళాకృతులు మరియు పౌష్టికరమైన తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి ఆర్థికంగా బలోపేతం కావడానికి సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు గిరిజన భవనంలో ట్రై ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ కళాకృతుల స్టాళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ కళాకృతులు భద్రాచలానికి వీఐపీలు సందర్శించినప్పుడే ఇవ్వడం జరుగుతుందని, అలా కాకుండా వీరు తయారు చేసిన ప్రతి వస్తువు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా మార్కెటింగ్ చేయడం వలన ఈ మహిళలు ఆర్థికంగా బలపడడమే కాక ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలు పేరు ప్రతిష్టలు అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తుందని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంలో తయారు చేసిన వస్తువులు మరియు వివిధ గిరిజన తెగలు తయారుచేసిన వస్తువులను సేకరించి తెలంగాణ సెక్రటేరియట్ విఐపి లకు పంపించి వీరి యొక్క సాంప్రదాయాన్ని అందరికీ తెలిసేలా చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వీరు తయారు చేసిన ఇతర వస్తువులను ట్రై ఫీడ్ సంస్థ వారు జాగ్రత్తగా పరిశీలించి వాటికి సరియైన ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, మునుముందు ఇంకా వేరే రకమైన వస్తువులు తయారు చేయడానికి వీరికి ప్రత్యేకంగా శిక్షణ అందించాలని అన్నారు. ఆదివాసి గిరిజన మహిళలు మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఈ సంస్థ వారు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం అవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడానికి తోడ్పాటు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ జనరల్ డేవిడ్ రాజ్, ట్రై ఫీడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ శంక, విశ్వ సురేష్ బాబు, డి ఎం జిసిసి దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

### అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు ..
### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 19, ప్రజాజ్యోతి: జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులన్ని జలమయమయ్యాయి. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యా అవకాశం ఉందని,అత్యవసరమయితే





తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.భారీ వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు వంకలు,చెరువులు,నదులు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లాలోని ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఇతర శాఖలతో సమన్వయం పాటిస్తూ పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఆపదలో ఉన్నవారు దయల్ 100నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు. అశ్వరావుపేట నారాయణపురం వద్ద పెద్దవాగు ప్రాజెక్ట్ నకు భారీగా వరద నీరు చేరి ఒక్కసారిగా ఉధృతి పెరగడంతో అక్కడ వ్యవసాయ పనుల కోసం వెళ్లిన 40 మంది కూలీలు వరద నీటిలో చిక్కుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.హెలికాప్టర్ ద్వారా 26 మందిని మరియు జిల్లా పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిడిఆర్ఎఫ్ బృందం చేత 14 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని తెలిపారు.పెద్దవాగు ప్రాజెక్టు వరద ఉధృతి కారణంగా ముంపుకు గురైన గుమ్మడివల్లి,కొత్తూరు గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితిని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్,పీఓ మరియు అశ్వారావుపేట ఎమ్మెల్యే గారు మరియు ఇతర అధికారులతో కలిసికలిసి పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించారు.వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

**మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి**
**కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు**
**త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు**

ఖమ్మం రూరల్, జూలై 19 ప్రజా జ్యోతి: మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం నిర్మాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ , గృహ



నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం జెఎన్టీయూ అధికారులు కాంటూర్ సర్వేను పూర్తి చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ప్రణాళికలను రూపొందించారు. జెఎన్టీయూహెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జెఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు తెలిపారు.

## ఎడతెరిపి లేని వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండండి... ఏసిపి అనిశెట్టి

సత్తుపల్లి జులై19 ప్రజా జ్యోతి ఆర్ .సి. సత్తుపల్లి డివిజన్ లో గత వారం నుంచి పడుతున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు అన్నారు. శుక్రవారం ఆయన వర్షాల కారణంగా ప్రమాద స్థలాలను వెంసూర్, సత్తుపల్లి, వి ఎం బంజర్, కల్లూరు, ఏన్కూరు తదితర ప్రాంతాలలో




ప్రమాదంలో ఉన్న లోతట్టు ప్రాంతాలను పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉంటే ప్రాణం నష్టం జరగకుండా ఉంటుందని, వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలు తాకవద్దని, ఇనుప వైర్లకు బట్టలు ఆరవేయవద్దని, శిథిలావస్థలో ఉన్న, మట్టితో కట్టిన ఇళ్లలో ఉండవద్దని ఊహించని విధంగా ప్రాణ నష్టం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా వర్షాకాలం పట్ల సీజనల్ వ్యాధులు వ్యాధుల ప్రభల కుండా, నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు, కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని, గొర్రెలు పశువుల కాపరులు వరద ఉధృత ఉన్నప్పుడు కాలవలు, వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయవద్దని పిడుగులు పడుతున్నప్పుడు గాలి దుమారం వీస్తున్నప్పుడు ఎత్తైన ప్రదేశం లోకి వెళ్లాలని, ఆపద ఉంటే 100 కాల్ చేసి సహాయం కోరాలన్నారు. అన్నివేళలా ప్రజలకు సేవ చేసింది తాము సిద్ధంగా ఉన్నామని. ఆయన వెంట సిఐ కిరణ్ సిబ్బంది ఉన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్, ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

### రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్

తిరుమలాయపాలెం, జూలై 19, ప్రజా జ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ అన్నారు. రైతు ఋణమాఫీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో భాగంగా రెండు లక్షల రుణమాఫీని చేయబోతున్నామని తెలిపారు, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదీ లోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకుకూడా సరిపోలేదని విమర్శించారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేడు లక్షలోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరిగిందని, లక్ష యాభై వేల రూపాయల వరకు ఈ నెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ఋణమాఫీ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లకు రైతులు ఋణపడి ఉంటారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చిప్పరపల్లి రమేష్ ఉన్నం వెంకయ్య, పోట్ల రామయ్య, నరేష్, వేణు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## సుస్థిర వ్యవసాయం, రైతులను బలోపేతం చేయడమే లక్ష్యం

– బూమిత్ర కంపెనీతో కుదిరిన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ ఒప్పందం

సోమాజిగూడ, జులై19(ప్రజాజ్యోతి) : దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో బ్రాండెడ్, అన్ బ్రాండెడ్ బాస్మతి, బాస్మతీయేతర బియ్యం, ఇతర ఉత్పత్తుల తయారీ, ట్రేడింగ్, ప్రాసెసింగ్ మార్కెటింగ్ వ్యాపారంలో ప్రఖ్యాతిగాంచిన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ సుస్థిర వ్యవసాయం, రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా మరో అడుగు ముందుకేసిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం సోమాజిగూడ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ, ప్రముఖ బూమిత్ర %వా%2సి టెక్ ఇండియా కంపెనీతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను విప్లవాత్మకంగా మార్చడానికి ఈ ల్యాండ్‌మార్క్ ఒప్పందం చేసుకుందని, ఉత్పాదకతను పెంచడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్‌తో 45వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 17వేలకు పైగా రైతులకు కార్బన్ క్రెడిట్‌లను విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సంపాదించడం కూడా లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో సుస్థిర వ్యవసాయం వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తుందని, మట్టి కార్బన్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న భూమిత్ర, సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్‌తో రైతులకు పునరుత్పత్తి వ్యవసాయ పద్ధతులను అవలంబించడంలో సహాయపడటానికి తన నైపుణ్యాన్ని తీసుకువస్తుందన్నారు. రైతుల ఆర్థిక సాధికారత, భారతదేశంలో పునరుత్పత్తి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే ఉమ్మడి ఒప్పందం లక్ష్యంగా వారు పేర్కొన్నారు.

## ఈ కామర్స్ సేవలలోకి ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్

– ఎబిక్స్, ఐఎన్సి వేలంలో బిడ్ గెలిచిన ఎరయా లైఫ్
– రూ.293 కోట్లు జులై లోపు చెల్లింపునకు సిద్ధం

ఖైరతాబాద్,జులై19(ప్రజాజ్యోతి): బీమా,ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలకు ఆన్ డిమాండ్ సాఫ్ట్‌వేర్, ఈ-కామర్స్ సేవలలో ప్రముఖ అంతర్జాతీయ సరఫరాదారులైన ఎబిక్స్ ,ఐఎన్ సి ల కొనుగోలు కోసం ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ కంపెనీ ఆసక్తిగా ఉందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. 16జూలై 2024న 12మిలియన్ యుఎస్ డాలర్లు(సుమారు రూ.101కోట్లు) చెల్లించబడిన ఎబిక్స్, ఇంక్ కొనుగోలు ప్రక్రియ పురోగతి పంచుకోవడానికి సంతోషిస్తున్నామని, మొత్తం 21.75మిలియన్ల యుఎస్ డాలర్లు (సుమారు రూ.181 కోట్లు) సముపార్జన కోసం ఇప్పటి వరకు చెల్లించబడిందని,దీంతో పాటు 35మిలియన్ల యుఎస్ డాలర్లు (రూ.293కోట్లు) జూలై 2024లోనే చెల్లించబడతాయని పేర్కొన్నారు. ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ నేతృత్వంలోని కన్సార్టియం సమర్పించిన బిడ్ ఆమోదించబడిందని,ఎబిక్స్ కోసం అత్యధికంగా ఉత్తమమైన బిడ్‌గా ఆమోదించబడిందని, 361మిలియన్ యుఎస్ డాలర్లు (రూ.3,009) ఆపాదించబడిన ఎంటర్‌ప్రైజ్ విలువతో యుఎస్ దివాలా కోర్టు పర్యవేక్షించిన వేలం ప్రక్రియను అనుసరించి విజేతగా ప్రకటించబడిందని పేర్కొన్నారు.

## చేనేతకారుల శ్రమ వెలకట్టలేనిది నటి రాశి

– సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ప్రారంభించిన నటి రాశి

జూబ్లీహిల్స్,జులై19(ప్రజాజ్యోతి) భారత దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన విశిష్టమైన చరిత్ర ఉందని, మన సాంస్కృతిక వస్త్రాలలో చేనేత వస్త్రాలకు ప్రత్యేక స్థానం ఉందని ప్రముఖ సినీనటి రాశి తెలిపారు. శుక్రవారం బెంగాల్



హండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో 2024, శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య నిగమాగమంలో నటి రాశితో ఆర్గనైజర్ సోమనాథ్, అభిజిత్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భగా నటి రాశి మాట్లాడుతూ.. ఈ సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా ఆనందంగా ఉందన్నారు. మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం అంకితభావాన్ని చెబుతుందన్నారు. తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనం అని రాశి అన్నారు. అనంతరం సోమనాథ్ మాట్లాడుతూ.. బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించే సిల్క్ ఆఫ్ ఇండియా ప్రాంతం అంతటా 50కి పైగా మాస్టర్ వీవర్ల నుండి చేతితో నేసిన వస్త్రాలు, సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడిందన్నారు. చీరలు, స్కార్ఫ్‌లు, బట్టలు, గృహ వస్త్రాలు మరిన్నింటితో సహా అనేక రకాల చేనేత ఉత్పత్తులను అన్వేషించి, ఇవన్నీ సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించే నైపుణ్యం కలిగిన నేత కార్మికులు రూపొందించారని, జూలై 25 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది అని సోమనాథ్ తెలిపారు. మా ప్రతిభావంతులైన నేత కార్మికులను ప్రోత్సహించడానికి, వారికి మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉందని, ఈ ఎగ్జిబిషన్ చేనేత వస్త్రాల అందం ప్రాముఖ్యతను అభినందించడానికి, వారి వారసత్వం కొనసాగుతుందని నిర్ధారించుకోవడానికి సమాజానికి ఒక అవకాశం అని నిర్వాహకులు అభిజిత్ పేర్కొన్నారు.

## గిరిజన హస్త కళల ఉత్పతుల స్టాళ్లను ప్రారభించిన భద్రాచలం - పినపాక శాసన సభ్యులు

భద్రాచలం, జూలై 19, ప్రజాజ్యోతి ఆదివాసి గిరిజన మహిళలు స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వివిధ రకాల అటవీ ఉత్పత్తులతో పాటు చేనేత ఉత్పత్తులు, పౌష్టికరమైన ఆహార పదార్థాలు, దళారీల బారిన పడి మోసపోకుండా ట్రైఫ్ట్ సంస్థ అవకాశం కల్పించి, జీవనోపాధి పొందేలా చూడాలని అన్నారు. ట్రై ఫీడ్ సంస్థవారు ఇప్పుడు వారు తయారు చేసిన వస్తువుల్ని కాక కొత్త కొత్త వివిధ రకాల ఉత్పత్తులతో పాటు వేరే వాటిలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని అన్నారు. శిక్షణ





ద్వారా వాటి మన్నికను గుర్తించి, వారికి సరైన ధర నిర్ణయించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం నాడు గిరిజన భవనంలో రీజినల్ మేనేజర్ ట్రైఫెడ్ ఏపీ మరియు టీజీ ఐటిడిఏ వారి ఆధ్వర్యంలో గిరిజనుల హస్తకళల ఉత్పత్తులు, విడివికే ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తుల ప్రదర్శన మేళను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా కొంతమంది మహిళలు సొసైటీగా ఏర్పడి గిరిజనులకు మరియు ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల వస్తువులను సొంతంగా తయారు చేసి అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం తో వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నందున, ట్రైపేడ్ సంస్థవారు ఆ వస్తువులను గుర్తించి ఇతర రాష్ట్రాల్లో కూడా వారికి ప్రదర్శన రూపంలో తీసుకున్న ఆదివాసి గిరిజన మహిళలు ట్రైఫీడ్ సంస్థ వారు ఇచ్చే సలహాలు ,సూచనలను తప్పనిసరిగా పాటించి మీరు తయారు చేసే వస్తువులు నేరుగా వారికే అందజేయాలని, దళారీల బారిన పడకుండా సొంతంగా వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన మహిళలకు సూచించారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలు తయారు చేసే ప్రతి వస్తువు నాణ్యతతో కూడినదని, ఎటువంటి కల్తీ లేని వస్తువులని తినుబండరాలకు సంబంధించి ప్రతీది నాణ్యతతో కూడుకున్నదని, అటువంటి వస్తువులకు వారికి గిట్టుబాటు అయ్యేలా ధరను నిర్ణయించి కొనుగోలు చేయాలని, ఎందుకంటే ఏజెన్సీ ఏరియాలోని ఆదివాసి మహిళల జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తారని అన్నారు. అందుకు మహిళలు మీ యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకొని తయారుచేసిన వస్తువులు మంచి మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా బలపడాలని, ట్రీఫీడ్ సంస్థ వారు వారు తయారు చేసిన వస్తువులు బాగా పరిశీలించి నమూనాలు సేకరించి మద్దతు ధర ప్రకటించి వారి జీవనోపాధికి సహకరించాలని అన్నారు. అనంతరం ట్రీఫీడ్ సంస్థ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ సంకె మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళలకు చేయూతనందించి వారికి వివిధ చేనేత అటవీ ఉత్పత్తులు మరియు ఇతర ఉత్పత్తులలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి కృషి చేయడానికి పీఎం జన్మన్ పథకము ద్వారా ఈ యొక్క కార్యక్రమాన్ని 2019 -20 సంవత్సరంలో 27 రాష్ట్రాల్లో ప్రారంభించామని, ఈ పథకం ముఖ్యంగా ఆదివాసి గిరిజన మహిళల కోసమే ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ వృత్తులలో శిక్షణ ఇవ్వడానికి ప్రధాన వందన కేంద్ర వికాసం ద్వారా వివిధ రాష్ట్రాల్లోని వివిధ ఆదివాసి తెగలకు శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసే వస్తువులకు నాణ్యతతో కూడుకున్నవి గుర్తించి వాటిని మార్కెటింగ్ చేయడానికి సహకరిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో 6000 గిరిజనుల కుటుంబాలలోని ఆదివాసి గిరిజన మహిళలు కొండరెడ్లు, చెంచులు, తోటి ,కొలం తెగల కొరకు రెండు కోట్ల 55 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, అలాగే పివిటిజీలకు 25 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఆదివాసి మహిళలకు వివిధ వృత్తులలో ప్రత్యేకమైన రిసోర్స్ పర్సన్ ల ద్వారా శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసిన వస్తువులకు రేటు నిర్ణయించి వాటిని కొనుగోలు చేస్తామని, అలాగే ఇతర రాష్ట్రాలలో ప్రత్యేకమైన దినాలలో సొంత ఖర్చుల మీద వీరిని విరు తయారు చేసిన వస్తువులను ఢిల్లీ, కలకత్తా, రాంచీ, పాండిచ్చేరి, బెంగుళూరు రాష్ట్రాలలో ప్రదర్శనకు తీసుకొని వెళ్లి వస్తువులు అమ్ముకునేలా అవకాశాలు కల్పిస్తామని అన్నారు. విరు తయారు చేసే వస్తువులను ట్రై ఫీడ్ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని, కొత్త ఉత్పత్తులకు సరైన ధర నిర్ణయించి కొనుగోలు చేస్తామని అందుకు భారత ప్రభుత్వం ,తెలంగాణ ప్రభుత్వము ,ఐటీడీఏ సహకారంతో వివిధ వస్తువుల తయారీ మరియు ప్యాకింగ్ సపోర్టు, మార్కెటింగ్ సపోర్టు చేసి ఆర్థిక స్వాలంబన దిశగా గిరిజన మహిళలకు చేయూతనందిస్తామని, వీరు తయారు చేసిన వస్తువులను వారికి గిట్టుబాటు అయ్యేలా రేటు నిర్ణయించి 120 షోరూమ్లలో అమ్మకాలు జరిగేలా చూస్తామని, అంతర్జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్లు కూడా ఏర్పాటు చేయిస్తామని ఆయన అన్నారు.

అనంతరం గిరిజన మహిళలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి వస్తువులను కొనుగోలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, డిఎంజిసిసి దావీద్,ట్రీఫీడ్ సంస్థ అకౌంటెంట్ నర్సింలు, అడ్మినిస్ట్రేషన్ అధికారి రాంబాబు, ఉద్యానవన అధికారి అశోక్, ఏ సి ఎం ఓ రమణయ్య, అకౌంటెంట్ కరీం, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ట్రై ఫీడ్ సంస్థ సిబ్బంది, ఐటీడీఏ సిబ్బంది వివిధ వృత్తుల స్టాళ్ల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన అడ్డగోడ ఐలయ్య తదితరులు

ఎమ్మెల్యే కి సాలువతో సన్మానం

కారేపల్లి జూలై 18 ప్రజా జ్యోతి: సింగరేణి మండల విశాల సహకార సంఘ పరపతి డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య రైతు రుణమాఫీ పట్ల శుక్రవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని కలసి కృతజ్ఞతలు తెలిపి సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ గురువారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు రుణమాఫీ జరగడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కారేపల్లి సహకార సొసైటీలో రుణమాఫీకి 3790 మంది రైతులకు చెందిన 19.27 కోట్ల జాబితా ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ఇందులో లక్ష రూపాయల లోపు అప్పు ఉన్న రైతులు 3,153 మంది కి10.34 కోట్లు రుణమాఫీ ఉండగా లక్షలు రైతులు 668 మంది గాను రైతులకు పంట రుణ మాఫీ 2.06 కోట్లు తీరగా మిగిలిన రైతులు 2,485 మంది రైతులకు గాను 8.28 కోట్లు మాఫీ కావలసి ఉండగా మాఫీ కాకపోవడానికి కారణాలు ఒకటికంటే ఎక్కువ బ్యాంకులో రుణాలు కలిగి ఉండడం, భూమి పాస్బుక్కు లేకపోవడం, రేషన్ కార్డు లేకపోవడంతో కుటుంబ గుర్తింపు జరగకపోవడం వల్ల మిగిలిన వారికి కూడా ప్రభుత్వం తీసుకొని నిర్ణయాన్ని బట్టి త్వరలో రుణమాఫీ వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో నుండి వైరా ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తొలి విడుదల లక్ష రుణమాఫీ 11,50,193 మంది రైతుల ఖాతాలో 6,09.93 కోట్లు జమ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్



ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రుణమాఫీ జరగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లో భాగంగా రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. సరైన పత్రాలు సమర్పించకపోవడంతో పరిశీలించి రుణమాఫీ జరగకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సొసైటీ డైరెక్టర్ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ హీరా లాల్, పాష, జూలూరుపాడు మండల అధ్యక్షుడు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న సాయి సేవా సంఘ్ 35వ వార్షికోత్సవ వేడుకలు

– శిల్పకళా వేదికగా సందడి చేయనున్న గాయని మంగ్లీ

జూబ్లీహిల్స్,జులై19(ప్రజాజ్యోతి) : నిరుపేద పిల్లలు, మహిళల సాధికారత చదువు కోసం సాయి సేవా సంఘ్ సామాజిక సేవా సంస్థ 35వ వార్షిక వేడుకలను ఆగస్టు 3న మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో సాయంత్రం 6 గంటలకు టచింగ్ హార్ట్స్ పేరుతో ఏర్పాటు చేసిందని నిర్శ్వహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముక నేపథ్య గాయిని మంగ్లీచే ప్రత్యక్ష సంగీత కార్యక్రమం, సాయి సేవా సంఘ్‌లోని అనాథ విద్యార్థునిలచే అబ్బురపరిచే నవ దుర్గా నృత్య వేడుకను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ముఖ్యఅతిథిగా,అతిథులుగా జబర్దస్త్ ఫేం ఆటో రామ్ ప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నాటీ నరేష్ హాజరవుతారని, టికెట్స్ బుక్ మై షో లో ఉన్నాయని, టిక్కెట్ల ద్వారా వచ్చే నిధులను ఆడపిల్లల చదువుకు కేటాయిస్తామని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని రామానాయుడు స్టూడియోలో సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్, సింగర్ మంగ్లీ ప్రత్యక్ష సంగీత వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సింగర్ మంగ్లీ, బుల్లెట్ భాస్కర్, సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్ నిర్వహకులు విజయలక్ష్మి, అరుణ, ప్రదీప్ సెక్రటరీ, సాయి గౌరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,శ్రీ వల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి సేవా సంఘ్ నిర్వాహకులు మాట్లాడుతూ.. 35వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ప్రతి అడుగుతో, మేము మా విద్యార్థులకు నాయకత్వం వహించడానికి ప్రత్యేక వేదికలను ఏర్పాటుచేస్తున్నాము. ఆడపిల్లలకు సమృద్ధిగా అవకాశాలను అందించడం, వారి అభిరుచులను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని ముందుకు కొనసాగించడం మా లక్ష్యం.అని అన్నారు. భవిష్యత్తు భారత్ రూపకల్పనలో ప్రతి ఒక్కరూ తమతో కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విజయగాథలను వివరించే ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్‌లను ప్రదర్శించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మా విజన్‌ను పంచుకోవడం ద్వారా జంట నగరాల్లో మా సంస్థ గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

**సాయి సేవా సంఘ్ గురించి..**

సాయి సేవా సంఘ్ అనేది గత 35 సంవత్సరాలుగా నిరుపేద మహిళల అభ్యున్నతికి, గ్రామీణ ప్రాంతాలలో అల్పాదాయ వర్గాలకు చెందిన అనాథలు, నిరుపేద బాలికలకు నివాస సౌకర్యంతోపాటు ఉచిత విద్యను అందిస్తున్న సామాజిక సేవా సంస్థ. మహిళలు, బాలికలకు సాధికారత కల్పించడం, ఎంతో నిబద్ధతతో సమాజానికి సేవ చేసేందుకు ఉద్దేశించిన సంస్థ అని నిర్వాహులు పేర్కొన్నారు.




## మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్



మొదటిపేజీ తరువాయి..

అయితే 36శాతం మంది యూజర్లు యాప్ లో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు మైక్రోసాఫ్ట్ విండోస్ ఓఎస్‌తో పనిచేసే ల్యాప్ టాప్ లు ప్రపంచవ్యాప్తంగా షట్ డౌన్ అవుతున్నాయి. యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్లోపాన్ని ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల తర్వాత చాలా మంది యూజర్లు ల్యాప్ టాప్‌లు రీస్టార్ట్ అవడం ప్రారంభించాయి.మొదట్లో మామూలు అప్డేట్ వల్ల ఇలా జరుగుతోందని అనుకున్నారంతా.. అయితే దాదాపు అన్ని విండోస్ ల్యాప్ టాప్ లలో ఈ పరిస్థితి ఒకదని తర్వాత ఒకటి కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ల్యాప్ టాప్ లు రీస్టార్ట్ అవుతున్నాయి.. మళ్లీమళ్లీ అప్డేట్ అవడంతోపాటు బ్లూ స్క్రీన్ కనిపించింది.

## హైడ్రా ఛైర్మన్‌గా సిఎం రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇంతకుముందు ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగం పేరును హైడ్రాగా మార్చి కీలక బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడుతూ అక్రమ నిర్మాణాలకు చెక్?పెట్టేందుకు హైడ్రా పనిచేస్తుంది. ఈ వింగ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ పరిధిలోనే పని చేస్తుందని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకుంటూ హైడ్రా పని చేయాలని.. అందుకు తగ్గట్టు దాని వ్యవస్థాగత నిర్మాణం, విధివిధానాలు ఉండాలని సూచించారు.




## ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు డాక్టరేట్

మొదటిపేజీ తరువాయి..

పట్టా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒక పల్లెటూరిలో పుట్టి పెరిగిన నేను టాపర్ అయినప్పటికీ ఐఐటీ ప్రవేశ పరీక్ష రాసే ధైర్యం కూడా చేయలేదు. ఇక్కడి నుంచి గ్రాడ్యుయేషన్ చేయాలనే కోరిక మాత్ర ఉండేది. ఆ కల ఇప్పుడు నెరవేరింది. గతంలో ఐఐటీ- బెంగళూరు నుంచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్నా. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడే నా జీవితంలో సాధించాల్సిన విషయాలపై శ్రద్ధ పెట్టాలని, వాటిని నెరవేర్చుకునేందుకు నిరంతరం ప్రయత్నించాలని నిర్ణయించు కున్నాను' అని సోమనాథ్ తెలిపారు. కేరళలోని అళెప్పి జిల్లాలో జన్మించిన సోమనాథ్.. అదే జిల్లాలో ఆరూర్‌లోని సెయింట్ ఆగస్టిన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత కొల్లంలోని టీకేఎం కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం ఆయన సారథ్యంలోనే జరిగింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967